నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శనివారం | జనవరి 11, 2025 | www.navatelangana.com



- నల్లగొండ రీజియన్ పరిధిలో 400 ప్రత్యేక బస్సులు
- మహాలక్ష్మి పథకం.. యథాతథం
- ప్రత్యేక బస్సులకు.. 1.5 శాతం అదనపు చార్జీలు
- సురక్షిత ప్రయాణమే ఆర్టీసీ లక్ష్యం
- ఆర్టీసీ ఆర్ఎం జానీ రెడ్డి

సంక్రాంతికి.. నేటి నుంచి ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సంక్రాంతి పండుగ అంటేనే మూడు రోజుల సంబరం. సంక్రాంతి పండుగకు దూర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారు సైతం తమ సొంత ఊర్లో పండుగను జరుపుకోవడానికి ఇష్టపడతారు. నల్లగొండ ఆర్టీసీ రీజియన్ పరిధిలో ఏడు డిపోలున్నాయి. నల్లగొండ, నార్కట్ పల్లి, యాదగిరిగుట్ట, దేవరకొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, కోదాడ డిపోలున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా నల్లగొండ రీజియన్ పరిధిలో ఉన్న ఏడు ఆర్టీసీ బస్సు డిపోలలో మొత్తం 620 బస్సులు ఉన్నాయి. అందులో 220 ఆర్టీసీ అద్దె బస్సులు, 400 ఆర్టీసీ బస్సులతో ప్రతిరోజు సుమారు రెండు లక్షల మందికి గమ్యస్థానాలకు చేరుస్తున్నారు.

సంక్రాంతి కి 400 ప్రత్యేక బస్సులు

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సుదీర ప్రాంతాలకు ప్రయాణం చేసే వారికి అనుకూలంగా నేటి నుంచి 12వ తేదీ వరకు తిరిగి 17 నుంచి 19 తారీకు వరకు సంక్రాంతి పండుగకు నల్లగొండ రీజియన్ పరిధిలో ఏడు బస్సు డిపోలలోసంక్రాంతిపండగకు ప్రయాణికుల సంఖ్యను బట్టి మొదటి రోజు 170, రెండవ రోజు 130, మూడవరోజు 100 బస్సులను మొత్తం 400 సర్వీసులు ప్రత్యేక బస్సు లు నడిపించేందుకు సిద్ధం చేశారు. నల్లగొండ రీజన్ పరిధి హైదరాబాదుకు సమీపాన ఉండడంతో జాతీయ రహదారి హైదరాబాద్- విజయవాడ కు ప్రాధాన్యత ఇస్తూ ఎక్కువగా బస్సు లను నడిపే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అదేవిధంగా మిర్యాలగూడ- హైదరాబాద్ ,దేవరకొండ-హైదరాబాద్ ప్రయాణికులకు సురక్షిత ప్రయాణం అందించడం లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణికుల్ని ఎక్కించే విధంగా ప్రత్యేకంగా డిపో మేనేజర్ స్థాయి అధికారులు హైదరాబాద్ లోని దిల్ సుక్ నగర్, ఎల్బీనగర్ ప్రాంతాలలో ప్రత్యేకంగా విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

ప్రత్యేక బస్సులకు.. 1.5 శాతం అదనపు చార్జీలు

మూడు రోజు లు ఏర్పాటుచేసిన 400 సర్వీస్‌లలో ప్రత్యేకంగా ఇప్పుడున్న చార్జీలకు అదనంగా 1.5 శాతం చార్జీలు ప్రయాణికులు చెల్లించాల్సి ఉంటుందని ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. సుదీర ప్రాంతాలకు ప్రయాణికులు వెళ్లేటప్పుడు బస్సు లో ప్రయాణికులు సంపూర్ణంగా ఉంటారని, తిరిగి వచ్చేటప్పుడు బస్సులు ఖాళీగా వస్తాయని ఆర్టీసీ మనుగడను దృష్టిలో ఉంచుకొని అదనంగా చార్జీలు వసూలు చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

మహాలక్ష్మి పథకం.. యథాతథం

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ప్రభుత్వం. మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని యధావిధిగా అమలు జరుగుతుందని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. ఎక్స్ప్రెస్ ఆర్డినరీ బస్సుల్లో మహిళలకు ఎలాంటి చార్జీలు ఉండవని యధాతథంగా మహాలక్ష్మి పథకం అమలు జరుగుతుందన్నారు.



సురక్షిత ప్రయాణమే ఆర్టీసీ లక్ష్యం
ఆర్టీసీ ఆర్ఎం జానీ రెడ్డి

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ప్రయాణికులకు సురక్షితంగా గమ్యస్థానం చేర్చడమే లక్ష్యంగా ఆర్టీసీ పనిచేస్తుందని నల్లగొండ రీజినల్ మేనేజర్ జానీరెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేస్తున్నామని ప్రయాణికులు ప్రైవేటు వాహనాల్లో ఎక్కి ప్రమాదాల బారిన పడకుండా ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఆర్టీసీ బస్సు ప్రయాణానికి సురక్షితమని డ్రైవర్లు శిక్షణ పొంది అనుభవం గల డ్రైవర్లతో సుదీర ప్రాంతాలకు బస్సులు గమ్య స్థానాలకు చేర్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

పండుగలు సంస్కృతీ, సాంప్రదాయాలకు నిలయాలు

ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పండుగలు సంస్కృతీ, సాంప్రదాయాలకు నిలయాలు అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మండలకేంద్రంలోని కాకతీయ హై స్కూల్ లో శుక్రవారం ముందస్తుగా విద్యార్థులు ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్కృతీ, సాంప్రదాయాలు ,మన పండుగల వ్యవహారాలన్నీ విద్యార్థులకు భావి పౌరులకు తెలవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ముగ్గులు వేసి చూపర్లను ఆకట్టుకున్న విజేతలకు బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముద్దం స్వప్న, నరసింహగౌడ్,



కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య గౌడ్ పుల్లెంల అచ్చాలుగౌడ్, గాయం శ్యాంసుందర్ రెడ్డి ,పాశం శ్రీనివాస్ రెడ్డి ,సిగ విష్ణుగౌడ్ ,వడ్డే భూపాల్ రెడ్డి, చింత శరత్, ఉపాధ్యాయులు రాంబాబు కళ్యాణ్ , సత్తయ్య ,లక్ష్మి స్వప్న ,సుచరిత, జోత్స్న పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి

- డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం యూత్ డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా నిరుద్యోగ భృతి ఇవ్వాలని ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని , ప్రభుత్వ ఉద్యోగుల వయస్సు పెంపు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆ సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా యూత్ డిక్లరేషన్ లో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి , ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరమైనా ఇప్పటివరకు నిరుద్యోగ భృతి ఊసే లేకుండా పోయిందన్నారు. ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ ల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసిందన్నారు. ప్రభుత్వం



కొత్తగా ప్రభుత్వ ఉద్యోగుల వయస్సు పెంపు ఆలోచన చేస్తుందని దీనివల్ల నిరుద్యోగం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్ నాయకులు పాలాది కార్తీక్ , కర్లపూడి రాము , గోగు నవదీప్, కళ్యాణ్, ఎండి షరీఫ్, మాదాసు రావణ్, సందీప్, యశ్వంత్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి రివెంజ్ పాలిటిక్స్ మానుకో

- రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రివెంజ్ రాజకీయాలు మానుకుని రైతుల అభివృద్ధి కోసం పాటుపడాలని నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు రైతు రుణమాఫీ 35 శాతం వరకే జరిగిందని, అలాగే రైతు భరోసా బోగస్ అయిందన్నారు. గత వానాకాలం, వేసవి కాలం రెండు సీజన్లు కలిపి పన్నెండు వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని, అలాగే రైతు బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ముద్ర పడుతుందని,ఇకనైనా ప్రభుత్వం స్పందించి రైతులందరికి న్యాయం చేయాలని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వతహాగా రైతు కాబట్టి ఆయనకు రైతుల బాధలు తెలుసునని,రైతుల కోసం రైతు రుణమాఫీ,రైతు బంధు,రైతు బీమా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కేటీఆర్ పై రివెంజ్ రాజకీయాలు మానుకొని రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడాలని హితవు పలికారు.

లబ్దిదారుల లిస్టు విడుదల చేయాలి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల పేర్లతో కూడుకున్న లిస్టు విడుదల చేయాలని సీపీఐ(ఎం)పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా కమిటీ కన్వీనర్ఆవుట రవీందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ముగింపు సందర్భంగా పెద్ద గడియారం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో అశోక్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో 2017లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారని. 2023లో వార్డుల వారిగా లాటరీ పద్ధతి ద్వారా లబ్దిదారులు గుర్తించి నేటి వరకు వారికి ఇల్లు అప్పగించకపోవడం చాలా బాధాకరమన్నారు.

లాటరీ లో ఎంపికైన లబ్దిదారులకే ఇస్తాం :ఆర్డీఓ

స్థానిక శాసనసభ్యులు రోడ్లు భవనాల సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలో లాటరీ ద్వారా ఎంపికైన వారికే ఇండ్లు ఇవ్వమని చెప్పారని ఆర్డీఓ అశోక్‌రెడ్డి తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు ఆరు విభాగాలుగా విభజించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర పనులు అప్పజెప్పి అక్కడ పనులు చేయిస్తున్నామని ఎంపిక చేసినవారికే ఇండ్లు ఇస్తామని హామీనిచ్చారు. డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల పోరాటసాధన కమిటీ తరపున నుండి మంత్రి వెంకట్ రెడ్డి కి ఆర్డిఓ కి ధన్యవాదాలు తెలిపారు.. ధర్నా కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ. వ్యవసాయ కార్మిక సంఘం మహిళా జిల్లా కన్వీనర్ దండంపెల్లి సరోజ. రైతు సంఘం జిల్లా నాయకుడు. పిన్నపురెడ్డి. మధుసూదన్ రెడ్డి, ఊట్కూరు. మధుసూదన్ రెడ్డి.వెంకటయ్య, డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులు ఎస్ కె లతీఫ్, ఎండి సుల్తాన్, భాయ్, ఎండి నగీనా, ఫాతిమా బేగం, కల్లూరి లక్ష్మి, ప్రభాకర్, బిక్షమయ్య ,రవీంద్రమ్మ ,రేణుక, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

5వ రోజు పలు సంఘాల మద్దతు

లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్దిదారులకు వెంటనే స్వాధీన పరచాలని జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 5వరోజు కొనసాగాయి ఈ దీక్షలకు లితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఊట్కూరు మధుసూదన్ రెడ్డి, తెలంగాణ బిల్డింగ్ అధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సలివోజు సైదాచారి పాల్గొని మాట్లాడుతూ జీవనోపాధి కోసం నల్గొండ పట్టణానికి వలస వచ్చి అద్దె ఇల్లు నివాసం ఉంటూ ఇబ్బందులు పడుతున్న పేదలకు గత ప్రభుత్వం నల్గొండ పట్టణంలో 552 ఇండ్లు నిర్మాణం చేసి లాటరీ ద్వారా ఎంపిక చేసి పంపిణీ చేయకపోవడం అన్యాయమన్నారు. వెంటనే వారికి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

ఉజ్జిని దౌపతమ్మ మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలం గడియగౌరారం గ్రామానికి చెందిన ఉజ్జిని దౌపతమ్మ మృతి బాధాకరం అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం గడియగౌరారం గ్రామంలో దౌపతమ్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దౌపతమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉజ్జినిసాగర్ రావు, ఉజ్జిని రఘురాం రావు,రమావత్ తులిసిరామ్,తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ సమావేశాల్లోనే ఆశాలకు రూ.18వేల కనీస వేతనం అమలు చేయాలి



క్లాక్‌టవర్

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ.

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ 18 వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని పీఫ్, ఈ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని లేదంటే ఆశాలు ఉధృత పోరాటాలకు సిద్ధమవుతారని సీఐటీయూజిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ ఎమ్మెల్యే రోడ్లు భవనాలు, సినిమా ట్రో గ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, ఆశాల వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కనీస వేతనం 18వేలు పెంచుతామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరోగ్యశాఖ మంత్రి, రాష్ట్ర ఉన్నత అధికారులకు ఎమ్మెల్యేలకు,మంత్రులకు, అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి సమస్యలుపరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, భీమగాని గణేష్, ఆశ యూనియన్ నాయకులు టీ పార్వతమ్మ, టీ కల్పన, బి మల్లేశ్వరి, కే స్వర్ణ ,ఎర్ర సౌజన్య ,సిహెచ్ వజ్రమ్మ విజయ కుమారి, పి ప్రేమలత, పి.రాధ, సిహెచ్.వీరభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

హాలియా :ఆశా వర్కర్లకు కనీస వేతనం 18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు,జిల్లా కమిటీ



హాలియా

సభ్యులు ఎస్కే బషీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనుములలో ఎమ్మెల్యే కాంప్ కార్యాలయం వద్ద ఆశా వర్కర్లతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం క్యాంప్ ఆఫీసులో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే 18వేల వేతనం ఇస్తామన్న రేవంత్ రెడ్డి వెంటనే ఇచ్చిన మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రేవెల్లి వెంకటేశ్వర్లు, ఆశా నియోజకవర్గ నాయకులు వెంకటమ్మ,అనూష, శశికళ,పార్వతి, సత్యమ్మ నయోమి, సలోమి,పద్మ, అంగమ్మ తదితరులున్నారు.

నార్కట్‌పల్లి : ఆశాలకు 18 వేల వేతనమివ్వాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రం అందజేశారు.



నార్కట్‌పల్లి

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని,50 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కొండ వాణి, కార్యదర్శిగా సంద్రగోని సంధ్య, రాజేశ్వరి, శిగ విజయలక్ష్మి, తుమ్మల నాగలక్ష్మి, ఆదిమల్ల పద్మ, జానకమ్మ, జయమ్మ, భాగ్యమ్మ, నీరజ,



మునుగోడు

లత,సైదమ్మ,తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : ఆశాలకు లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మునుగోడు నియోజవర్గంలోని ఆశ వర్కర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి భారీ ర్యాలీ నిర్వహించి , ఎమ్మెల్యే ప్రత్యేక క్యాంపు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆయన మాట్లాడుతూ 2021 జూలై నుండి డిశెంబర్ వరకు 6 నెలల సిఆర్పి ఎరియర్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సీఐటీయూమునుగోడు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, చండూరు మండల కన్వీనర్ జేరిపోతుల ధనంజయ, మునుగోడు చండూర్ నాంపల్లి మర్రిగూడ గట్టుప్పల్ మండలాల ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పి నాగమణి, వి.అలివేలు, జి.వరలక్ష్మి, జ్యోతి, సైదమ్మ, రమవత్ కవిత, కోరే లలిత, ఎదుళ్ళ సునీత, శోభ, భాగ్యమ్మ, అరుణ, ఏర్పుల పద్మ, కమ్మ గూడెం మంజురాణి, పల్లె కౌసల్య, లవంగి దుర్గమ్మ పాల్గొన్నారు.



దేవరకొండ

దేవరకొండటౌన్ : ఆశా వర్కర్లకు పెండింగ్ డబ్బులను చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య అన్నారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లతో కలిసి దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడి చేసి అనంతరం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీసం 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నాగటి నాగరాజు, ఓడపల్లి యాదగిరి, బిజిలి లింగయ్య, బుడిగ వెంకటేష్, ఆర్. పాండు, ఎస్ ముత్యం, ఆశా వర్కర్లు ఆర్. శైలు, సుమలత, విమల, అనసూయ, కోటమ్మ, సరిత, పద్మ, అంజమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వేములపల్లి : ఆశావర్కర్ల సమస్యలను తక్షణమే



వేములపల్లి

పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు..అనంతరం మాట్లాడుతూ ఆశావర్కర్ల కు 18 వేల రూపాయలు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న లెప్రసీ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాల్లు రాధిక,రజిత,రేణుక,నాగమ్మ, ఝాన్సీ,లక్ష్మమ్మడీవైఎఫ్ఐ మండల నాయకులు వడ్డగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్

నకిరేకల్ :ఆశా వర్కర్స్ కు రూ.18 వేలు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు నకిరేకల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, వంటేపాక వెంకటేశ్వర్లు, ఆదిమల్ల సుధీర్ మాట్లాడారు. ఫిబ్రవరి నెలలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు ప్రభుత్వం రూ.18 వేలు ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ జిల్లా కార్యదర్శి తవిటి వెంకటమ్మ, బెరుకు జానకి, ధనలక్ష్మి, వనపర్తి సునీత, చంద్రకళ, బి లక్ష్మి , జయమ్మ, భూలక్ష్మి, శ్రీదేవి, అనిత పాల్గొన్నారు.

దాతల సహాయం సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవూర



ధాతల సహాయం మరువ లేనిదని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి తరిరాము అన్నారు. శుక్రవారం మండలం లోని వెల్మగూడెం ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన కోట శ్రీనివాస్, మద్దూరి కృష్ణ విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అందించిన టై బెల్ట్, ఐడి కార్డులను పంపిణీచేసి మాట్లాడారు. పేద విద్యార్థులకు కావలసిన మౌలిక సౌకర్యాల కల్పనకు గ్రామస్తులు ఉదారంగా సహాయం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం దాతలు కోట శ్రీనివాస్, మద్దూరి శ్రీనివాస్ లను ఘనసన్మానించారు. ప్రధానోపాధ్యాయులు మన్నెం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భాషిపాక లక్ష్మీ సురేందర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రహీం, నామిరెడ్డి ప్రశాంతి, ఉప్పునూతల వెంకయ్య సత్యం, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నారమ్మ ,శివమ్మ పాల్గొన్నారు.

కొక్కిరేణి సొసైటీ అటెండర్ మృతి



నవతెలంగాణ-మునగాల

మండలంలోని కొక్కిరేణి పీఏసీఎస్‌లో అటెండర్‌గా పనిచేసిన మిట్టగడుపుల లచ్చయ్య అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని సంఘ చైర్మెన్ చందా చంద్రయ్య, మాజీ చైర్మెన్ మెదరమెట్ల వెంకటేశ్వర రావు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30ఏండ్లుగా సొసైటీలో పని చేస్తున్నారని తెలిపారు. మృతుని కుటుంబానికి సొసైటీ ద్వారా 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సీఈఓ గల్లా సుధాకర్, పున్న గణేష్, ప్రవీణ్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు నిడిగొండ శంభయ్య, పచ్చిపాల శ్రీను, యర్రం ఉపేందర్ రెడ్డి, దైద వెంకయ్య, సీపీఐ(ఎం) నాయకులు నందిగామ సైదులు, రేఖ లింగయ్య, మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ రావులపెంట వెంకన్న, రావులపెంట బ్రహ్మం, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వట్టెపు చిన్న సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు ములకలపల్లి సైదులు, ములకలపల్లి నాగరాజు పాల్గొన్నారు.

స్వామివారి వైకుంఠ ద్వారదర్శనం



నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి మహాక్షేత్రంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనం ఘనంగా జరిగింది. తెల్లవారుజామునండి వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకములు,వేదమంత్ర పఠనములు,నాదస్వర కచేరి వైకుంఠ మహత్యము, లక్ష ఆరెపత్రి పూజ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, చెన్నూరు విజయ్ కుమార్, కార్యనిర్వాహణాధికారి సిరికొండ నవీన్, సీఐ చరమందరాజు, ఎస్సై పి.బాబు, అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, రామాచార్యులు, కృష్ణమాచార్యులు, అద్దేపల్లి లక్ష్మీనాచార్యులు, పద్మనాభచార్యులు, బద్రీనారాయ నాచార్యులు, ఆంజనేయచారులు మార్తి దుర్గాప్రసాద్ శర్మ,లక్ష్మీ నరసింహమూర్తి పాల్గొన్నారు.

బోనస్ కోసం..
రైతుల ఎదురుచూపులు



- డిసెంబర్ మెదటి వారం తర్వాత ధాన్యం విక్రయించిన రైతులకు పడని డబ్బులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఐకేపీ కేంద్రాల్లో, ధాన్యం కొనుగోలు సెంటర్లలో సన్నధాన్యం విక్రయించిన రైతులు ప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్‌కు రూ.500ల బోనస్ ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు ఎదురుచూస్తున్నారు. రైతులు ఐకెపి కేంద్రాలలో బోనస్ వివరాలను అడగగా సరైన సమాధానం చెప్పలేకపోతున్నారు. నెల రోజుల నుండి బోనస్ డబ్బులు తమ ఖాతాలో జమవుతాయని రైతులు ఎదురుచూస్తున్నారు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని చెప్పిన పౌరసరఫ రాలశాఖ అధికారులు చెల్లింపులు జరపడంలో జాప్యం చేస్తున్నారు ప్రారంభంలో రైతుల ఖాతాలో సకాలంలో డబ్బులు పడినప్పటికీ డిసెంబర్ నెల మొదటి వారం తర్వాత సన్న ధాన్యం అమ్మిన రైతులు బోనస్ కోసం వారికి ఎదురుచూపులు తప్పడం లేదు. సన్నధాన్యం విక్రయించిన రైతుల వివరాలను నిర్వాహకులు ఆన్లైన్ ప్రొక్యూర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టం ఓపిఎస్‌లో నమోదు చేసి పౌరసరఫరాల శాఖ మార్కెటింగ్ అధికారి లాగిన్ కి పంపిస్తారు వీటి ఆధారంగా రైతుల బ్యాంకు ఖాతాలకు సదరు నగదు చెల్లింపులు జరుగుతాయి సన్నధాన్యానికి రూ.500 చొప్పున ఇవ్వాల్సిన బోనస్ వివరాలను పౌరసరఫరాల శాఖ కార్యాలయానికి మార్కెటింగ్ శాఖ అధికారి బదిలీ చేస్తారు. వివరాలను పరిశీలించిన అనంతరం జిల్లా ఖజానా పరిధిలోని ఈ కుబేర్ యాప్ కు పంపిస్తారు. ఖజానా శాఖ వారు రాష్ట్ర ఆర్థిక శాఖ వారికి పంపిస్తారు. తర్వాత బోనస్ డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాకు మళ్లించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ వెనుక చాలా కసరత్తు ఉండటంతో పాటు ఆర్థిక శాఖ వద్ద నిధులు వెసులుబాటు లేని కారణంగా రైతులకు బోనస్ రావటం లేదు. ఉదాహరణకు కోదాడ నియోజకవర్గం పరిధిలోని చిమిరియాల దొరకుంట నల్లబండగూడెం పిఏసిఎస్ పరిధిలో సుమారు 400కు పైగా రైతులు బోనస్ కోసం ఎదురు చూస్తున్నారు. అదేవిధంగా హుజూర్నగర్ సింగారం లింగగిరి పిఏసిఎస్ పరిధిలో ధాన్యం విక్రయించిన రైతులు సుమారు 100కు పైగా బోనస్ కోసం ఎదురుచూస్తున్నారు. నల్లగొండ జిల్లా పరిధిలో 5,333 మంది రైతులకు 30.12 కోట్లు సూర్యాపేట జిల్లాలో 4 851 మంది రైతులకు 25.21 కోట్లు యాదాద్రి జిల్లా పరిధిలోని 18 మంది రైతులకు మూడు లక్షల ఎనిమిది వేల రూపాయలు సంబంధించిన డబ్బులను చెల్లించాల్సింది. ఇటీవల జరిగిన ప్రజావాణిలో సైతం కొందరు రైతులు బోనస్ రావడం లేదని అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు వానాకాలం పంట సాగుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 21,409 మంది రైతులు బోనస్‌కు అర్హత పొందగా వీరికి 128. 24 కోట్లు బోనస్ చెల్లించాల్సి ఉంది. అందులో 11 వేల 161 మంది రైతులకు రూ.500 చొప్పున 69. 91 కోట్లు వారి బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయి ఇంకా 10,242 మంది రైతులకు 59.33 కోట్లు బోనస్ చెల్లించాల్సి ఉంది ధాన్యం అమ్మి నెల రోజులుగా వస్తున్నప్పటికీ బోనస్ చెల్లించకపోవడం పట్ల రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు త్వరితగతన బోనస్ బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని సంబంధిత శాఖల అధికారులను రైతులు కోరుతున్నారు.

లచ్చయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



నవతెలంగాణ-గరిడేపల్లి

దోపిడీ పీడనలేని సమాజాన్ని స్థాపించడం కోసం ఎర్రజెండా నాయకత్వంలో అలుపెరగని పోరాటాలు నిర్వహించిన కామ్రేడ్ నందిపాటి లచ్చయ్య ఆశయ సాధన కోసం కృషిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలో పొనుగోడు గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి మండవ సైదులు అధ్యక్షతన జరిగిన పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ నందిపాటి (అభ్యర్థి) లచ్చయ్య సంస్మరణ సభకు ఆయన హాజరై మాట్లాడారు. పొనుగోడు గ్రామంలో ఎర్రజెండా చేతబట్టి అరాచక శక్తుల ఆగడాలను ఎదిరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంలో లచ్చయ్య ముందు వరుసలో ఉన్నాడని అన్నారు. తను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు కమ్యూనిస్టుగా బ్రతికి పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో ప్రజా సమస్యలు పరిష్కారం చేయడంలో లచ్చయ్య కృషి చేశాడని అన్నారు. అందె నరసయ్య సుందరి బసవయ్య ల హత్య అనంతరం గ్రామంలో పార్టీని నిలబెట్టడంలో లచ్చయ్య చేసిన కృషి మరువలేనిది అన్నారు. సీపీఐ(ఎం) పార్టీని అభివృద్ధి చేయడమే కాకుండా తన కుటుంబ సభ్యులను సైతం ఎస్ఎఫ్ఐ, ప్రజానాట్యమండలి కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించారని అన్నారు. రెండు పర్యాయాలు గ్రామ పంచాయతీ వార్డు సభ్యునిగా గెలిచి గ్రామంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం ఆయన పని చేశారని తెలిపారు. రాజకీయాలు శరవేగంగా మారుతూ పూటకొక పార్టీ మారుతున్న ఈ రోజుల్లో కడవరకు నమ్మిన సిద్ధాంతం కోసం కమ్యూనిస్టుగా బ్రతికి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడుగా లచ్చయ్య నిలిచారని అన్నారు. పొనుగోడు గ్రామానికి ఉన్న ఎర్రజెండా చరిత్ర,పోరాటయోధుల త్యాగ స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అగ్రభాగంలో నడిచిన నందిపాటి లచ్చయ్య ఆశయ సాధన కోసం ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. మళ్లీ గ్రామంలో ఎర్రజెండాకు పూర్వవైభవం తెచ్చే విధంగా అమరుల త్యాగాలను స్మరించుకుంటూ పోరాట బాట పట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, కోట గోపి జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, దండా వెంకటరెడ్డి, మేకనబోయిన శేఖర్, మండల కార్యదర్శి షేక్ యాకూబ్, సూర్యాపేట రూరల్ మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి సీపీఎం మండల కమిటీ సభ్యులు బోయిళ్ళ అర్జున్, తుమ్మల సైదయ్య, ఎస్‌కే వలి,బొల్లెపల్లి శ్రీను, సీపీఐ నాయకులు నరసయ్య, నందిపాటి మట్టయ్య వెంకటప్పయ్య పాల్గొన్నారు.



రమణారెడ్డికి పరామర్శ

నవతెలంగాణ-సూర్యపేట రూరల్

సూర్యాపేట మండల పరిధిలోని తాళ్ళ కాంపాడ్ గ్రామానికి చెందిన డీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ ముదిరెడ్డి రమణారెడ్డి గారి తల్లి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. వారీ భౌతిక కాయంపై సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సనుభూతి తెలిపారు. వారితోపాటు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి, మెకనబోయిన శేఖర్, మండల కార్యదర్శి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్షేమంగా వెళ్లి సురక్షితంగా రావాలి

- తుంగతుర్తి సర్కిల్ సిఐ శ్రీను నాయక్



నవతెలంగాణ-తుంగతుర్తి

సంక్రాంతి పండుగకి సొంత గ్రామాలకు వెళ్లే వాహనదారులు క్షేమంగా వెళ్లి సురక్షితంగా రావాలని తుంగతుర్తి సర్కిల్ సీఐ శ్రీను నాయక్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ఈ మేరకు వాహనదారులు బండి కండిషన్ చెక్ చేసుకుని, టూ వీలర్ పై ఇద్దరు కంటే ఎక్కువ వెళ్ళవద్దని, స్త్రీల చీరల కొంగులు పైటలు ద్విచక్ర వాహనాలలో పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ ధరించాలని, ఉదయం పూట మంచు ఎక్కువగా ఉండటం వలన తక్కువ స్పీడ్‌తో వెళ్లాలని సూచించారు. ఇంటికి తాళం వేసి పండుగలకు వెళ్లే సమయంలో విలువైన వస్తువులను ఇండ్లలో ఉంచరాదని, పక్కింటి వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.విధిగా ప్రజలు వీలైనంతవరకు తమ నివాసాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని దొంగతనాల నివారణకు సహకరించాలని కోరారు.

రామాలయంలో ఉత్తర ద్వార దర్శనం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు ఈ దేవాలయం ఉత్తర దిశగా నిర్మించి ఉండటంతో గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది ఆలయంలో శాస్త్రోక్తంగాపూజలు నిర్వహించారు భక్తులు ఉదయం నుండి పెద్ద ఎత్తున ఆలయానికి వచ్చి దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో ఈఓ కొండారెడ్డి గుండా రమేష్ నందయ్య బెల్లంకొండ సైదులు గుజ్జుల కొండారెడ్డి రమేష్ వెన్న పద్మ వంకాయల పద్మ భారతమ్మ భాస్కరాచార్యులు కృష్ణమాచార్యులు జగన్నాథచార్యులు పాల్గొన్నారు.



ఐరీస్ స్కూల్లో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-సూర్యాపేట

భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని ఐరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ మన్నెం మురళీధర్ అన్నారు. శుక్రవారం స్థానిక విద్యానగర్‌లో ముందస్తుగా అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు కరస్పాండెంట్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా వస్తున్న సంస్కృతి, సాంప్రదాయాలను నిర్లక్ష్యం చేయకుండా భవిష్యత్ తరాలకు తెలిసేలా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ అనసూయ, టీచర్లు జ్యోతి, నవ్య, భవాని, రాధిక, అస్మా సృజన, ప్రవళిక, పాఠశాల సిబ్బంది, సెట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

దహన సంస్కారాలకు సహకారం అభినందనీయం



- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

నవతెలంగాణ-కోదాడటౌన్

దహన సంస్కారాలకు సహకారాలు అందించడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. శుక్రవారం బాలాజీ నగర్‌లోని వైకుంఠధామంలో మార్తి లక్ష్మీ నరసయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు మార్తి శివకృష్ణ ప్రసాద్ సుమారు రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన కోల్డ్ ఛాంబర్ గదులను మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావుతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. వైకుంఠ దామం నిర్మాణంలో ప్రభుత్వ సహకారంతోపాటు అదనంగా అయిన భారాన్ని పుట్టగుంట రమేష్ బాబు జ్ఞాపకార్థం వారి కుమారులు పుట్టగుంట రవి కిరణ్, సురేష్ కుమార్‌లు సుమారు రూ.62 లక్షలు ఖర్చు చేసి నిరుపేదలకు అంతిమ సంస్కారాలకు ఏర్పాటు చేయడం ఎంతో మానవత్వం అన్నారు. ప్రతి వ్యక్తికి చివరి మజిలీ శ్మశాన వాటిక అని బాలాజీ నగర్ శ్మశాన వాటికలో ఇబ్బందులు కలగకుండా పుట్టగుంట. రమేష్ బాబు జ్ఞాపకార్థం వారి కుమారులు బాధ్యతలు తీసుకొని నిర్వహణ చేయడం అభినందనీయం అన్నారు. అద్దె ఇంట్లో ఉండేవారు ఇబ్బందులు పడకుండా ఇటువంటి ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇటువంటి పుణ్యకార్యాలకు తన సహకారం తప్పకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మెన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఎర్నేని బాబు, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామారావు, కౌన్సిలర్ స్వామి నాయక్, రమణ నాయక్ తొండాపు సతీష్ పాల్గొన్నారు.

వికాస్ ఫార్మసీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



మండల పరిధిలోని 11వ వార్డు రాయనగూడెం గ్రామ సమీపంలో గల వికాస్ ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్ ఫార్మసీ కళాశాలల సంఘం అధ్యక్షులు డాక్టర్ కే రామదాసు మాట్లాడుతూ.. 20 ఏండ్లుగా వికాస్ ఫార్మసి కళాశాలలో ఎంతో మంది విద్యార్థులను విదేశాలకు పంపించిందని అన్నారు. వికాస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ మొదటి సంవత్సరం బి ఫార్మసీ, డి ఫార్మసీ విద్యార్థుల ఫ్రెషర్స్‌డే కార్యక్రమాలు అట్టహాసంగా జరిగాయి. 2004లో ప్రారంభమైన వికాస్ ఫార్మసి కళాశాల నుంచి వందల మంది విద్యార్థులు ఉద్యోగాలకు, ఉన్నత చదువులకు విదేశాలకు, వెళ్నారని తెలిపారు. గతవారం 2004, 2008 పూర్వ విద్యార్థుల బ్యాచ్, విద్యార్థులు వికాస్ కళాశాలకు వచ్చి, తాము సాధించిన విజయాల గురించి, జీవితంలో స్థిరపడిన విశేషాల గురించి, ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ..20 ఏండ్ల నుంచి వికాస్ ఫార్మసి కళాశాల విద్యార్థులు సాధించిన విజయాల గురించి నివేదిక రూపంలో చదివి వినిపించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆడెపు రమేష్ మాట్లాడుతూ.. వికాస్ ఫార్మసీ కళాశాల రాష్ట్రంలోనే 123 పార్మసి కళాశాలలో పోలిస్తే, మొదటి పది ర్యాంకులలోపే స్థానాన్ని నిలబెట్టుకుందన్నారు. మైసూర్ లోని జె ఎస్ ఎస్ ఫార్మసీ కళాశాలతో పాటు, దేశ, విదేశాలలోని వివిధ ఫార్మసీ కళాశాలలో వికాస్ ఫార్మసీ కళాశాలకు ఉన్న అవగాహన, ఒప్పందాల గురించి వివరించారు. ఫ్రెషర్స్ డే వేడుకల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నయన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిషోర్, సీనియర్ అధ్యపకులు డాక్టర్ నీలమ్మ, స్వరూప రాణి, పరిపాలన అధికారి వినయ్ కుమార్, నరేష్, నవీన్ కుమార్ ,భవాని, శైలజ, శ్రీలత పాల్గొన్నారు.

శ్రీ విద్యాభారతిలో సంక్రాంతి వేడుకలు



నవతెలంగాణ-తుంగతుర్తి

సంక్రాంతి పండుగ ముందస్తు సంబురాలను మండల కేంద్రంలోని శ్రీ విద్యాభారతి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ మల్లయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. హరిదాసుల వేషధారణతో విద్యార్థులు పాఠశాలకు రాగా, సాంప్రదాయ నృత్యాలతో చిన్నారులు స్వాగతం పలికారు. భోగి పండుగ సందర్భంగా భోగి మంటలను వేసి నృత్యాలు చేశారు. సంక్రాంతి ముందస్తు సంబరాలను విద్యార్థులు జరుపుకోవడంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లాసంగా ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సంక్రాంతి విశిష్టత గురించి అర్థమయ్యేలా విద్యార్థులకు వివరించారు. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నజీరుద్దీన్, వెంకటగోపాల్ ఉపాధ్యాయబృందం అంబటి రమేష్, గోపగాని లింగమూర్తి, తడకమల్ల సురేష్, ఈరోజీ, సరిత, మున్ని, స్వప్న ఉమ, అనిత, సునీత, రాధ, ఉమ పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-కోదాడటౌన్



కోదాడలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల చేత స్వపరిపాలన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారడంతో ఉపాధ్యాయులు, అధికారులు ఎదుర్కొనే ఇబ్బందులను విద్యార్థులు తెలుసుకుంటారన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థి ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహన కమిటీ సభ్యులుగా రామకృష్ణ, మీనాక్షి, ఎస్కే ఖా జామియా, రవి, న్యాయ నిర్నె తలుగా పాండురంగా చారి ,వేణు కుమార్,చిన్నప్ప జానకి రామ్, కరుణ, వ్యవహరించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి మార్కండేయ, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, లింగయ్య పాల్గొని మాట్లాడినారు. అనంతరం సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాలలో బాలికలు వేసిన ముగ్గులు ప్రదర్శన, వర్షిని, ఉమా నాగశ్రీ, రేణుక, ఐశ్వర్య, కావ్యలకు బహుమతులు ప్రదానం చేశారు.

కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులుగా పద్మ

నవతెలంగాణ-సూర్యాపేట



కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుగా జిల్లా కేంద్రానికి చెందిన ఒకటవ వార్డు కౌన్సిలర్ వేములకొండ పద్మ నియామకం అయ్యారు. శుక్రవారం హైదరాబాదులోని గాంధీభవన్లో జరిగిన సమావేశంలో ఆమె ను రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా తెలంగాణ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ప్రకటించారు. అనంతరం మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో ఆయన చేతుల మీదుగా ఆమె నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి ,పోతు భాస్కర్ లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు.

సంక్రాంతి పండుగకు వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

- రహదారి వెంట ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దు
యస్పీ సన్ ప్రీత్ సింగ్



నవతెలంగాణ-సూర్యాపేట

సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రా ప్రాంతానికి వెళ్ళే వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వాహనాలు నడపాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికవేగంతో వాహనాలు నడవద్దని, నిద్ర మత్తులో వాహనాలు నడపవద్దని సూచించారు. దూర ప్రయాణం వల్ల అలసిపోవడం, నిద్ర మత్తు కారణంగా ప్రమాదాలకు జరిగే అవకాశం ఉన్నదని, తగు జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. చలి ప్రభావం, పొగమంచు ఉంటదని ,రాత్రి సమయంలో ప్రయాణంలో డ్రైవర్ అప్రమత్తతతో ఉండాలని కోరారు. అత్యవసర సమయంలో రహదారుల అధికారులను లేదా డయల్ 100 కు ఫొన్ చేసి సహాయం పొందాలని సూచించారు. రోడ్డు ప్రక్కన అనధికారికంగా ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపవద్దని విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిధిలో జాతీయ రహదారి 65పై విస్తరణ పనులు, మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని తెలిపారు. కాబట్టి అవసరమైన చోట పోలీసు డైవర్షన్స్ ఏర్పాటు చేసి గమనిక బోర్డులు పెట్టడం జరిగినదనీ, వాటిని పాటిస్తూ వాహందారులు నెమ్మదిగా వెళ్లాలని పేర్కొన్నారు. ముఖ్యంగా జాతీయ రహదారి వెంట గల సూర్యాపేట రూరల్, చివ్వెంల, మునగాల, కోదాడ మండలాల పరిధిలో గల గ్రామాల రైతులు, ప్రజలు వ్యవసాయ పనులకు వెళ్ళేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని కోరారు. తప్పుడు మార్గంలో వాహనాలు, పశువులను తీసుకువెళ్లడం ప్రమాదమని తెలిపారు. పోలీసు సిబ్బంది రోడ్లపై 24 గంటలు గస్తీ నిర్వహిస్తారనీ, సీఐల పర్యవేక్షణలో జాతీయ రహదారి 65 పై పెట్రోలింగ్ నిర్వహిస్తారనీ పేర్కొన్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద వాహనాలు నిలవకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. నిత్యం వాహనాలు తనిఖీ లు చేస్తూ మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్ నిరోధించాలని సిబ్బందికి సూచించారు.

ఊరెలుతున్న వారు జాగ్రత్తలు పాటించాలి

సంక్రాంతి పండుగ సెలవులు ఉన్నందున పండుగలకు సొంత ఊళ్లకు, దూర ప్రాంతాలకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలని కోరారు. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఊరు వెళున్నప్పుడు పక్కింటివారికి చెప్పాలని పేర్కొన్నారు. విలువైన వస్తువులను ఇంటిలో పెట్టరాదని సూచించారు. ఇంట్లో బంగారం, నగదు, విలువైన వసతులు ఉంటే లాకర్‌లో పెట్టుకోవాలని బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదని తమతోపాటే తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని తెలిపారు. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలని సూచించారు. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలని పేర్కొన్నారు. హెూమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుందని పేర్కొన్నారు. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సీసీటీవిలు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 లేదా సూర్యాపేట జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712686026కు సమాచారం ఇవ్వాలనీ కోరారు.

క్షేత్రస్థాయి పర్యవేక్షణతో వేగంగా పోలీసు సేవలు

పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వేగవంతంగా సేవలు అందించాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శుక్రవారం స్థానిక డీఎస్పీ కార్యాలయాన్ని సందర్శించి మొక్కలు నాటారు. అనంతరం కార్యాలయం రికార్డ్స్, పరిసరాలు పరిశీలించి తనిఖీ చేశారు. డివిజన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ గురించి సమీక్షించారు, రౌడి షిటర్స్, సస్పెక్ట్ పై నిఘా ఉంచాలని ఆదేశించారు. కేసులు, పిర్యాదులు పెండింగ్ ఉంచకుండా క్షేత్ర స్థాయి పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌లను, సర్కిల్ ఆఫీసుల పనితీరు పరిశీలించాలని పేర్కొన్నారు. ఎస్పి వెంట డీఎస్పీ రవి, సిఐ లు రాజేషేఖర్, వీర రాఘవులు, శ్రీను, రఘువీర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, డిసిఆర్‌బిఐ యస్ఐ యాకూబ్, ఎస్బి సీసీ సందీప్, డిసిఆర్‌బిఐ సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

చౌటుప్పల్‌లో వాహనాల రద్దీ

నవతెలంగాణ-చౌటుప్పల్



హైద్రాబాద్ నుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం వాహనాలు పెద్దఎత్తున వెళ్తున్న సందర్భంగా హైద్రాబాద్- విజయవాడ జాతీయ రహదారి చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో వాహనాలతో రద్దీగా మారింది. దీంతో పోలీసులు ఎప్పటి కప్పుడు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు.

ట్రినిటీలో భోగి, సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థల్లో శుక్రవారం బోగి, సంక్రాంతి పండుగల సందర్భంగా వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని బోగి మంటలు కాల్చారు.చిన్నారులకు రేగుపండ్లు, నువ్వులు, పూలు, బియ్యం పోశారు. వివిధ రంగులతో అందమైన రంగవల్లులు తీర్చిదిద్దారు. బోగి మంటల చుట్టూ విద్యార్థులు పెద్దఎత్తున ఆటలు ఆడిపాడారు. హరిదాసులు, రైతుల వేషధారణతో విద్యార్థులు పలువుర్ని అలరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ కేవీటీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, గాంధీ గ్లోబల్ ట్రస్టు మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో మాజీమంత్రి తలసాని పూజలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ భువనగిరి పట్టణకేంద్రంలోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ చైర్మన్ మానేపల్లి గోపికృష్ణ, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు స్వాగతం పలికారు.స్వామి వారి దర్శనం అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. తదనంతరం ఆలయ ఆవరణలోని కల్యాణమండపం, డైనింగ్ హాల్, ఆలయ ప్రాంతాలను తిరిగి పరిశీలించారు. ఆలయ నిర్మాణం ఎంతో అద్భుతంగా ఉందని ప్రశంసించారు.ఈ సందర్భంగా చైర్మెన్ గోపి మాట్లాడుతూ ప్రతిరోజు వేలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారని వివరించారు. రాబోయేరోజుల్లో గొప్ప ఆధ్యాత్మికకేంద్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్యయాదవ్, యాదవవిద్యావంతులవేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్‌యాదవ్, భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు రుజువు చేయాలి

నవతెలంగాణ-మోటకొండూరు



ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ బీర్లఐలయ్యకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక మాజీ ప్రభుత్వవిప్ ఆరోపణలు చేస్తున్నారని మోటకొండూరు మాజీ జెడ్పీటీసీ కొంతం మోహన్‌రెడ్డి, గంగపురం మల్లేశ్(ఆత్మకూర్‌ఎం) అన్నారు.శుక్రవారం వారు మండలకేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు.ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో 472 ,473 సర్వే నెంబర్లలో రాజేంద్రప్రసాద్‌శర్మ భూమిని చల్లా అంజన్‌కు విక్రయిస్తే వాళ్ళు 154 ప్లాట్లుగా చేసుకుంటే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమన్నారు. దాంట్లో ఏదైనా డాక్యుమెంట్ నిరూపించగల్గుతదా అని సవాల్ విసిరారు.అసలు ఆ భూమికి, ఎమ్మెల్యేకు సంబంధమే లేదన్నారు.నిందలు మోపకుండా మీకు 10రోజులు సమయమిస్తాం..ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనుచరులకుగానీ, బంధువులకు గానీ ఏమైనా ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేశారా? మీ దగ్గర ఆధారాలు ఉంటే రుజువు చేయండి..లేకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా అని సవాల్ విసిరారు.తపాస్‌పల్లి నుండి ఆలేరుకు నీరు తీసుకొస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా అన్నావు..ఏమైందని ప్రశ్నించారు. మీ సహచర బీఆర్‌ఎస్ జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి తపాస్‌పల్లి రిజర్వాయర్ నుండి నీరుతీసుకుపోతున్నారని సాక్షాత్తు నిండు అసెంబ్లీలో మాట్లాడింది వినలేదా అన్నారు.రైతులందరూ సంతోషిస్తుంటే ఓర్వలేక బురద జల్లుతారా తస్మాత్ జాగ్రత్త 10 సంవత్సరాలు మీ పాలనలో ఏ గ్రామంలో నైనా చెరువు నింపావా అని ప్రశ్నించారు. వంగపల్లిలో పడావుబడ్డ బంగ్లాలో ఉన్న నీవు వేల కోట్ల ఆస్తులు ఎలా కూడబెట్టావో చెప్పాలని డిమాండ్ చేశారు.మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ పచ్చిమట్ల మదార్‌గౌడ్ మాట్లాడుతూ నువ్వు ఓ కంపెనీ లో పనిచేశావని.. నీకు ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండ పాండురంగంగౌడ్, కాంగ్రెస్‌జిల్లా నాయకులు భూమండ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ మండలఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్, ప్రధానకార్యదర్శి వంగాల మల్లేశ్‌గౌడ్,కార్యదర్శి గిరిబోయిన మల్కయ్య, మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, బుగ్గ కొమురయ్య, యూత్ కాంగ్రెస్ మండలఉపాధ్యక్షులు జూకంటి మధు,నాయకులు బుగ్గ మహేశ్, మోటె మల్లేశ్,భూమండ్ల ఇస్తారి, పన్నాల ప్రతాప్‌రెడ్డి, రేగుబాలరాజు,కొల్లూరి రంజిత్,భూమండ్ల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

నవతెలంగాణ-భువనగిరి

ప్రభుత్వపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం తీసుకొచ్చిన సమాచార హక్కు చట్టంపై 2025 నూతన సంవత్సరంలో విస్తృతంగా అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. శుక్రవారం యాదాద్రి భోవనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో శుక్రవారం సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. యుపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సమాచారహక్కు చట్టం ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనది చెప్పారు. దానిని పౌరులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలు అర్హులైన పేదలకు అందేలా కృషిచేస్తుందని తెలిపారు. సమాచారహక్కు పరిరక్షణ సమితి కార్యకర్తలు, సభ్యులు కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో పనిచేయాలని సూచించారు. ఈ ఏడాది సమాచార హక్కు చట్టంపై గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో విరివిగా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సమితి కో ఆర్డినేటర్‌గా మెట్టు మధును నియమించారు.అంతకు ముందు 2025 సంవత్సరం సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వాల హరికృష్ణ,గండెలనాగార్జున, ఏనుగునవ్య, లావణ్య,సైదులు,సాయిలు, వీరాంజనేయులు, శంకర్, నర్సింహ, నరేష్, విజయ్, శ్రీనివాస్,సతీష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏకాదశి పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం దేవులమ్మ నాగారంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మహాలక్ష్మి కుటుంబసమేత శ్రీ ఆది మహావిష్ణువును ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకుని శుక్రవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శుక్రవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు.శ్రీ మహాలక్ష్మి సమేత ఆదిమహావిష్ణు ఆలయదర్శనానికి వచ్చిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్‌రెడ్డి కుటుంబానికి ఆలయ చైర్మెన్ వరకంతం జంగారెడ్డి,ఉత్సవ కమిటీ,పాలకవర్గం స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. వైకుంఠఏకాదశి సందర్భంగా శ్రీ ఆది మహావిష్ణువు ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు స్వామివారి తిరు కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.స్వామి వారి దర్శనం అనంతరం కల్యాణమండపంలో నిర్వహించిన స్వామివారి తిరు కల్యాణమహోత్సవంలో పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి స్వామివారి కల్యాణమహోత్సవాన్ని వీక్షించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ వరకాంతం జంగారెడ్డి, పుష్ప, రాజగోపురం దాత బక్క భీమిరెడ్డి మంజుల దంపతులు, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.


లారీ ఢీకొని మహిళ మృతి

నవతెలంగాణ-రామన్నపేట

లారీ ఢీకొని మహిళా మృతి చెందిన సంఘటన మండలకేంద్రంలోని కెనరా బ్యాంక్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై పి.మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తుమ్మలగూడెం గ్రామానికి చెందిన జిల్లాల సుభద్ర (49) భర్త వెంకటేశంతో కలిసి ద్విచక్ర వాహనంపై తుమ్మలగూడెం నుంచి రామన్నపేటకు వస్తుండగా భువనగిరి నుండి చిట్యాల వైపు వెళ్తున్న లారీ అతివేగంగా వచ్చి వెనక నుండి ఢీకొట్టడంతో భర్త వెంకటేశం ఎడమవైపు భార్య సుభద్ర కుడివైపు పడిపోయారు. సుభద్రపై నుండి లారీ వెళ్ళిపోవడంతో సుభద్ర అక్కడికక్కడే మృతి చెందింది. భర్త వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమ్మె విరమించిన మెఘాగ్యాస్ సిబ్బంది

నవతెలంగాణ-వలిగొండ రూరల్



మండలంలోని సుంకిశాలలోని మెఘాతగ్యాస్ కంపెనీలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది తమకు నాలు గేండ్లుగా వేతనాలు పెంచడం లేదని సుమారుగా 140 మంది కార్మికులు పెరిగిన దరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని యాజమాన్యానికి వ్యతిరేకంగా శుక్రవారం సమ్మె చేపట్టారు.సమ్మె ఉధృతం అవుతుందేమోనని పై అధికారులు సిబ్బందితో చర్చలు జరిపారు. చర్చలు సఫలం కావడంతో సిబ్బంది సమ్మె విరమించి విధులలో చేరారు.

ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కొట్టు శిక్షణాకేంద్రాన్ని శుక్రవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉప్పల లింగస్వామి ప్రారంభించారు.ఆర్థికంగా వెనుకబడిన గ్రామీణ మహిళల సాధికారత కోసం అభయ ఫౌండేషన్ వారు ఈ శిక్షణాకేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ కేంద్రంలో 40 మంది మహిళలకు 90 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్ర స్వామిజి తెలిపారు.అనంతరం రీగల్ రెక్సానార్డ్ వారు సీఎస్ఆర్ నిధులతో టూల్ కిట్స్,కుట్టు మిషన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బాల కృష్ణ,కేంద్ర సంచాలకులు లావణ్య,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

20న అండర్‌పాస్ నిర్మాణం కోసం కలెక్టరేట్ ఎదుట ధర్నా

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి ప్రభుత్వ ఐటీఐ దగ్గర జాతీయ రహదారిని దాటడానికి వెంటనే అండర్ పాస్ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అండర్ పాస్ నిర్మాణం కోసం ఈనెల 20న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక టీఎన్జీఓ భవన్ భువనగిరిలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు పాలకులు రోడ్లు వేస్తున్నప్పుడే ఆ రోడ్లను దాటడానికి అండర్‌పాస్ నిర్మాణాలు చేపట్టకపోవడం వల్లనే వందలాదిమంది ప్రజల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని ఆవేదన వెలుబుచ్చారు. జాతీయ, రాష్ట్రస్థాయి రోడ్ల నిర్మాణం చేపడుతున్నప్పుడు ఆ రోడ్లు దాటి ఇతర గ్రామాలకు ప్రయాణాన్ని ఎలా కొనసాగిస్తారన్న అంచనాకు ఆనాడే రావాల్సి ఉందన్నారు. కానీ అదేమీ పట్టించుకోకుండా రోడ్లు నిర్మాణం చేయడం వల్లనే ఈరోజు 40 గ్రామాల ప్రజలు నానా నరకయాతనపడుతూ రోడ్డు దాటుతూ తమ ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. గాయపడి వికలాంగులుగా మారుతున్నారన్నారు. దీంతో ఆయా కుటుంబాలు అనేక సమస్యలు, ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయన్నారు. జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ అనేకమంది రైతులు, కూలీలు, విద్యార్థులు, కార్మికులు, ప్రయాణికులు ప్రభుత్వ ఐటీఐ దగ్గర ఉన్న జాతీయ రహదారిని దాటుతూ ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల అవసరాల కోసం రోడ్ల నిర్మాణంచేపట్టడం ఎంత ముఖ్యమో ఆ రోడ్లు దాటడానికి అండర్‌పాస్ నిర్మాణాలు చేపట్టడం అంతే ముఖ్యమని సూచించారు.ఈనెల 20న పార్టీలకతీతంగా అండర్పాస్ నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు.ఈ సమావేశంలో భువనగిరి మాజీ జెడ్పీటీసీ బీరు మల్లయ్య, బీఎస్పీ రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, బీఆర్ఎస్ మండల, పట్టణ కార్యదర్శులు జనగాంపాండు, కిరణ్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ, సీపీఐ(ఎం) భువనగిరి మండల, పట్టణ కార్యదర్శులు పల్లెర్ల అంజయ్య మాయ కృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ అబ్బాయిగాని వెంకటేష్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,సీపీఐ(ఎం) నాయకులు కళ్లెం సుదర్శన్‌రెడ్డి, కొలుపుల వివేకానందు, కాంగ్రెస్ భువనగిరి మాజీ మండల అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండా అశోక్, వనం రాజు, మండల కమిటీ సభ్యులు కొండాపురం యాదగిరి, అండర్ పాస్ నిర్మాణం సాధన కమిటీ కోకన్వీనర్ మందడి సిద్ధారెడ్డి, సిల్వేరు మధు,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు బోనగిరి రాములు, ఎస్.అశోక్, సీహెచ్.వెంకటమ్మ, ఆర్.భాగ్యలక్ష్మి, బి.కొండల్‌రెడ్డి, శివకుమార్, కే.వెంకరెడ్డి, సిహెచ్. సత్యనారాయణ, బి.రాములు, సైదుల్‌రెడ్డి పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్ మీద ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలి



- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

రంగారెడ్డి జిల్లాలో యూత్ డిక్లరేషన్ పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పీసీసీ అధ్యక్షునిగా రేవంత్‌రెడ్డి అయిదు అంశాల మీద తెలంగాణ రాష్ట్ర యువతకు డిక్లరేషన్ ఇస్తామని హామీ అమలు చేయాలని కోరుతూ డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్ వినతిపత్రం అందజేశారు.శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని పరిపాలన అధికారి జగన్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు.ఓట్ల కోసం తెలంగాణ రాష్ట్ర యువతను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.నిరుద్యోగ యువత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి అధికారంలోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారన్నారు.నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన యూత్ డిక్లరేషన్ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటిది అమరవీరుల కుటుంబాలకు నెలకు రూ.25వేల పెన్షన్ ఇస్తామని, రెండవది అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని రూ.4వేల నిరుద్యోగ భృతి ఇస్తామని, మూడవది సెంట్రలైజ్ ఆన్‌లైన్ విధానం తీసుకొస్తామని ప్రయివేట్ పరిశ్రమలలో 75 శాతం స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చే విధంగా చట్టం చేస్తామని యూత్ కమిషన్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం విస్మరించిందన్నారు.డిక్లరేషన్‌లో పేర్కొన్న అంశాలను అమలు చేసిన పరిస్థితి లేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె.రియాజ్, ఎండి.సాజిద్, సోహెల్ పాల్గొన్నారు.

యూజీసీ మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తీసుకువచ్చిన డ్రాఫ్ట్ యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలు, 2025 ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ డిమాండ్ శుక్రవారం పోచంపల్లి పట్టణంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు చింతల శివ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంలో ఉన్న పలు రాష్ట్రాల్లో గవర్నర్లతో విశ్వవిద్యాలయాల నిర్వహణ వారి జోక్యం ఇబ్బందికరంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కాలరస్తు కేంద్ర ప్రభుత్వం ఏకధాటిగా అధికారాల కేంద్రీకరణకై తీసుకువచ్చిన ఈ ముసాయిదా ఫెడరలిజాన్ని దెబ్బతీస్తుందన్నారు.కొత్త ముసాయిదా నిబంధనలు మొదటిసారిగా పరిశ్రమ నిపుణులు, ప్రభుత్వ రంగ అనుభవజ్ఞులను పాత్ర కోసం పరిగణించటానికి అనుమతిస్తున్నాయన్నారు. ఇది విద్యావేత్తలను ప్రత్యేకంగా నియమించే దీర్ఘకాల అభ్యాసం నుండి వైదొలిగినట్లు సూచిస్తుందన్నారు.విద్యారంగంలో కార్పొరేట్ సంస్కృతిని పరిచయం చేస్తుందన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్ మరియు వైస్ ఛాన్సలర్ నియామకాల పట్ల పారదర్శక లేకుండా కేవలం యూజీసీ కనుసనల్లో సాగే కమిషన్లు ,సెర్చ్ కమిటీలు ఏమాత్రం పారదర్శకతను ప్రదర్శించలేని విధంగా ఉన్నాయన్నారు.కొత్త యూనివర్సిటీలలో మరో కుట్రకు తెరలేపిన కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం,జిల్లా కార్యదర్శి లావుడియ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్,వేముల నాగరాజు,ఈర్ల రాహుల్,మాజీ జిల్లా నాయకులు మధు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్,భవాని శంకర్,పవన్ తదితరులు పాల్గొన్నారు.



గ్రీన్‌గ్రోవ్‌లో భోగి, సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో శుక్రవారం బోగి, సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాల ఆవరణ అంతా చక్కటి రంగులతో రంగవల్లులు తీర్చిదిద్దారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిన్నారులకు బోగి పండ్లు పోశారు. హరిదాసులు, గంగిరెద్దుల వాళ్ల వేషధారణతో విద్యార్థులు పలువురిని అలరించారు. బోగి మంటలు వేసి చుట్టూ కోలాటాలతో ఆడిపాడారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విజేతలకు పాఠశాల చైర్‌పర్సన్ బండి వీణాఅనిల్‌కుమార్‌రెడ్డి బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్.లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అడ్డగోలుగా ఆరోపణలు చేయడం సరికాదు

నవతెలంగాణ-తుర్కపల్లి

ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రజాధారణ పొందుతున్నాడని ఓర్వలేక అసత్యా ఆరోపణలు చేయడం సరి కాదని మదర్ డెయిరీ చైర్మెన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీర్ల ఐలయ్య భూ అక్రమాలకు, అవినీతి కి పాల్పడుతున్నారని అవినీతి నిరూపించకపోతే యాదగిరిగుట్ట స్వామి వారి పాదాల వద్ద ముక్కు నేలకు రాయడానికి సిద్ధమా అని మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీతకు సవాల్ విసురుతుందన్నారు.అధికారం కోల్పోయి, మతిస్థిమితం సరిగా లేక అడ్డగోలుగా ఆరోపణలు చేయడం తగదన్నారు.కొలనుపాక ల్యాండ్ ఇష్యూతో బీర్ల ఐలయ్యకు ఎలాంటి సంబంధం లేదన్నారు. అసత్య ఆరోపణలు చేస్తే రాబోవు కాలంలో ఆలేరు నియోజకవర్గంలో తిరగనియ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ధనావత్ శంకర్‌నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,సీనియర్ నాయకుడు ఎలగల రాజయ్య, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బోరెడ్డి హనుమంతరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రాజారాంనాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సున్నాయిల రఘు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్, మాజీ సర్పంచులు సోముల్ల వెంకటేష్, ఎలగల వెంకటేశ్వర్లు ,తుర్కపల్లి పట్టణ అధ్యక్షుడు బోరెడ్డి మహిపాల్‌రెడ్డి, సుధాకర్‌నాయక్ పాల్గొన్నారు.


రైతులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రైతులను ప్రభుత్వం విస్మరించిందని బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామిగౌడ్ అన్నారు. శుక్రవారం ఆలేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని పేర్కొన్నారు. రైతులకు, కౌలురైతులకు రైతుభరోసా ద్వారా రూ.15వేలు, రైతుకూలీలకు రూ.12వేల అమలు జరగలేదన్నారు.పంట రుణమాఫీ రూ.2 లక్ష రైతులందరికీ లబ్ది చేకూరలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కామిటికారి కృష్ణ , భోగ శ్రీనివాస్, అంకిరెడ్డి శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, మాసపేటరాజు, అంకంరాజు, వడ్డేపల్లి కిషన్, శేషత్వం అమరేందర్, బైరి మహేందర్, గాజరాజుల శంకర్, శ్యామల‌శ్రీకాంత్, ఎలగల వెంకటేష్, గాదేవాసు, చుక్కరాజు, గిరిబోయిన పరుశ రాములు,కూరెళ్ల అజయ్, కొత్తపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

త్రిఫ్టు పథకం నిధుల దుర్వినియోగం పై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరులో సుమారుగా రూ.60 లక్షల వరకు చేనేత త్రిఫ్ట్ పథకం నిధుల దుర్వినియోగం అయ్యాయని, దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చేనేత కార్మికులు శుక్రవారం చేనేత జౌళి శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో జహంగీర్, శ్రావణ్, రాజు, శ్రీధర్, సిద్ధులు, శ్రీనివాస్, హనుమంత్, నర్సింహులు, సత్యానారాయణ, రమేష్, సిద్ధులు, తదితరులు ఉన్నారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలకేంద్రంలో, మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి శుక్రవారం సందర్భంగా, విష్ణు ఆలయాలలో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండలంలోని కొలనుపాక గ్రామంలో శ్రీ వీణ నారాయణ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాలలో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు కోలా హలంగా నిర్వహించారు.శ్రీ కనకదుర్గ దేవాలయంలో అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించారు. అభిషేకాలు,అనంతరం వైకుంఠ ఏకాదశి ం కట్కూరి లక్ష్మీ నరేందర్‌రెడ్డి కుమారుడు శశిధర్‌రెడ్డి ప్రియాంక అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. వీరికి అమ్మవారి ప్రతిమ అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్, కోశాధికారి బేతి రాములు, గోరంట్లరాజు, ఎలగందులయాదగిరి, ఉపేందర్, నరేందర్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

'కృష్ణవేణి'లో సంక్రాంతి సంబురాలు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ ఆట పాటల, రంగవల్లి, గాలిపటాలను ఎగుర వేశారు. హరిదాసుల వేషధారణతో పలువుర్ని అలరి ంచారు. బొబ్బమ్మలతో భోగి మంటలు పెట్టారు. ఈ సంద ర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వంగూరు పాండు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ విశ్వనాథ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు కార్యక్రమంలో వంగూరు స్వాతి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ ఉదయభాగ్య, జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ డిమాండ్ చేశారు. ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులకు ఫిక్స్‌డ్ వేతనం రూ.10వేలివ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. వేసవికాలంలో స్కూల్ పిల్లలకు మెనూచార్జి సగమే కట్టిస్తున్నారని, మెనూచార్జిని యథావిధిగా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల వంట సరుకుల రేట్లు పెరిగి డబ్బులు ఎక్కువ ఖర్చవుతున్నాయని, దానిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని సరిపోయే విధంగా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం తహసీల్దార్ అంజిరెడ్డికి, ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఆసియా, బండి రాములమ్మ పాల్గొన్నారు.



నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | జనవరి 11, 2025 | www.navatelangana.com

గురుకుల పరీక్షా మెటీరియల్స్ అందజేత



నవతెలంగాన-చిట్యాల

మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మేడి హరికృష్ణ శుక్రవారం విద్యార్థులకు గురుకుల మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం కావడంతో పాటు, పేద విద్యార్థులకు సహాయం అందించిన వారవుతారన్నారు. ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ మాట్లాడుతూ పేద ప్రజలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి పరచడానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నర్ర నరేందర్ రెడ్డి, ఉపేందర్, కృష్ణ, శ్రీలక్ష్మి, రుద్రవరం సహదేవులు తదితరులు పాల్గొన్నారు.

విజయ మేరీ హైస్కూల్లో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంలోని విజయ మేరీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు పాఠశాల కర స్పాండెంట్ సిస్టర్ బోనాంజ, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సబీనలు తెలిపారు. ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహు మతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు రుజువు చేస్తే రాజీనామా చేస్తా

- లేకుంటే రాజకీయ సన్యాసం తీసుకుంటవా
- గొంగిడి సునీతకు ప్రభుత్వవిప్ బీర్ల సవాల్



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

తనపై చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని...నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాజీ ప్రభుత్వవిప్ గొంగిడి సునీతకు సవాల్ విసిరారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండలం దాతరుపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.గొంగిడి సునీత మతి స్థిమితం కోల్పోయి ఆరోపణలు చేస్తున్నారని, బీర్ల అయిలయ్య బదులు నీళ్ల అయిలయ్య అని ఆలేరు ప్రజలు తన పేరు మార్చినట్లు చెప్పారు.కొలనుపాక ల్యాండ్ ఇష్యూతో తనకు సంబంధం లేదని, తన బినామీలు ఎవరో నిరూపించాలని డిమాండ్ చేశారు. 150 డాక్యుమెంట్లలో తన అనుచరుల పేర్లు ఒక్కటి ఉన్నా తాను రాజీనామా చేస్తానని, నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా అని సునీతకు సవాల్ విసిరారు.మాజీ మంత్రి కేటీఆర్ తప్పు చేసిండు కాబట్టే తాను ప్రశ్నించానని, బీసీ ఎమ్మెల్యేను కాబట్టే ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తనకు వస్తున్న ప్రజాధరణ చూసి గొంగిడి సునీత ఓర్వడం లేదని, దమ్ముంటే పది రోజుల్లో నిరూపించాలని, వెంటనే తన సవాల్‌ను స్వీకరించి బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. తాను అభివృద్ధే తప్ప ఎక్కడా అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు.

ప్రభుత్వం డీపీఆర్ ను ఆమోదించడం హర్షణీయం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ-చండూరు

డిండి ప్రాజెక్టుకుడీపీఆర్ ఆమోదించడం హర్షనీయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిండి ప్రాజెక్టుకు డీపీఆర్ ఆమోదించాలని కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం ప్రకటించిందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఎంతోకాలంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిం దన్నారు. డీపీఆర్ ఆమోదం వల్ల మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందు తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు భాగంగారైతు భరోసా,రుణమాఫీ రైతు ఖాతాలో జమ చేయాలని కోరారు ఇల్లు లేని వారికి ఇండ్లస్థలాలు,రేషన్ కార్డులు ఇవ్వాలని ,వికలాంగులకువృద్ధాప్య పింఛన్లు, చేనేతకార్మికులకు,గీత కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, నాయకులు ఈరటి వెంకన్న, బల్లెం స్వామి పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తుంగతుర్తి

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. శుక్రవారం తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేసిన మాట్లాడారు. ఈనెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి లో జరిగే రాష్ట్ర మహాసభల సందర్భంగా 25వ తేదీన గొప్ప బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ మహాసభకు సీపీఐ(ఎం) జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు హాజరవుతారు కావున ఈ మహాసభకు ప్రజలందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఈనెల 24వ తేదీన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం జ్యోతినీ ఆమె స్వగ్రామము కరివిరాల కొత్తగూడెం నుండి మహాసభలకు తీసుకపోవడం జరుగుతుంది అన్నారు. కావున 24వ తేదీన కొత్తగూడెం గ్రామంలో జ్యోతి కార్యక్రమము ఉంటుంది కావున అందరూ రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, పులుసు సత్యం, పార్టీ సీనియర్ నాయకురాలు తాటి విజయమ్మ లింగయ్య, లచ్చయ్య, దేవరకొండ యాదగిరి, సోమయ్య, మల్లయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి

- ఉత్తర ద్వార దర్శనమిచ్చిన నరసింహుడు



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆల యంలో వైకుంఠ ఏకాదశి వే డుకలు అత్యంత వైభవంగా నిర్వ హించారు. ఉదయం ఐదు న్నర గంటలకే లక్ష్మీనర సింహస్వామి ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనం ఇచ్చారు.పురుష సూక్త వేద పారాయణాలు ,ప్రబంధ అనుసంధానాలతో లక్ష్మీ నరసింహస్వామిని వైకుంఠ ద్వార దర్శన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా భక్తుల దర్శనార్థం నిర్వహించారు.ఈ వేడుకలను పంచరాత్ర ఆగమరిత్య ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు వేద పండితులు చేపట్టారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,కలెక్టర్ హనుమంతరావు,ఐఏఎస్‌లు కృష్ణభాస్కర్,జడ్చర్ల శాసనసభ్యులు అనురూద్‌రెడ్డి ,వంశపారంపర్య ధర్మకర్త నరసింహమూర్తి, ఈవో భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు లక్ష్మీ నరసింహస్వామి అనుబంధ దేవాలయం పాతగుట్టలో కూడా వైకుంఠఏకాదశి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఉత్సవాలతో పాటు అధ్యయనోత్సవాలను కూడా ఘనంగా ప్రారంభమయ్యాయి.

పచ్చల కట్ట సోమేశ్వరాలయం నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం



- పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి
- చైర్మెన్ ప్రమాణ స్వీకారం చేసిన కొల్లూరి రాజు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని అతి ప్రాచీన స్వయంభు శ్రీ పచ్చులకట్ట సోమేశ్వర ఆలయం శుక్రవారం ప్రమాణ స్వీకారం శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో దేవాదాయ శాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ మేకల లక్ష్మీ నూతన పాలకమండలి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మెన్‌గా కొల్లూరి రాజు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ చైర్మెన్‌గా కొల్లూరి రాజు సభ్యులుగా బచ్చు రాజేంద్రప్రసాద్ సోమ రవీందర్ రెడ్డి నరాల జంగయ్య యాదవ్ కాలియా స్వాతి ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నూతన పాలకమండలికి శుభాకాంక్షలు తెలియజేసి ఆలయ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలని ఆలయ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పాలక మండలి సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాలకమండలి చైర్మెన్, సభ్యులను ఈ సందర్భంగా పలువురు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ శట కానుకుంట్ల రేఖా బాబురావు, మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎండి ఆవేస్ చిస్తీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, నాయకులు దర్గాయి హరిప్రసాద్, మంగ ప్రవీణ్, గుర్రాల శ్రీనివాస్, దేవరకొండ నర్సింహాచారి, పిట్టల బాలరాజ్ మచ్చ నర్సింహ, చల్లగురుగుల రఘుబాబు పడిగేల ప్రదీప్ ఎండి మజార్ డాకూరి ప్రకాష్, గ్యాస్ చిన్నకాకునూరి మహేందర్, దర్గా ఈ దేవేందర్ పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్ అమలు చేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కిషోర్, నవీన్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం యూత్ డిక్లరేషన్ అమలు చేసి ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపును విరమించుకోవాలని డీవైఎఫ్ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసాని కిషోర్, బోయల నవీన్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శు క్రవారం డీవైఎఫ్ఐ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి ఏవో సుదర్శన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల హామీలో భాగంగా యువతకి యూత్ డిక్లరేషన్ పేరుతో 5 హామీలను ఇచ్చారని, ప్రతి ఏడాది 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, జాబ్ క్యాలెండర్ ద్వారా నియమకాలు చేపడతామని, నిరుద్యోగ భృతి ఇస్తామని, యూత్ కమిషన్ ఏర్పాటు చెస్తామని చెప్పింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయింది కానీ ఇప్పటి వరకు యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయలేదన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కేశగాని భద్రయ్య గోబ్బి అబ్బురాం కమళ్ళ కిరణ్, ఎలుగు మధు తుమ్మ సతీష్, బచ్చలకూరా సురేందర్, జిట్టెబోయిన అరవింద్, నాసిన గోపీ పాల్గొన్నారు.

విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి కృషి చేయాలి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఇంటర్మీ డియట్‌లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేయాలని ఇంటర్మీడియట్ బోర్డు జాయింట్ సెక్రెటరీ, స్పెషల్ ఆఫీసర్ భీమ్‌సింగ్ అన్నారు. శుక్రవారం యా దగిరిగుట్ట లోగల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన సంద ర్శించారు. ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృష్ణ ఆదిత్య విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ఆదేశించిన 90 రోజుల ప్రణాళిక గురించి కళాశాలలోని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రణాళికను ప్రణాళికబద్ధంగా పాటించి వార్షిక పరీక్షలలో మంచిఉత్తీర్ణత మార్కులు సాధించాలన్నారు. అలాగే కళాశాలలోని అన్ని రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.మంజుల, అధ్యాపక సిబ్బంది, ఇతరనాన్ టీచింగ్ సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

పండుగకు జాగ్రత్తలు పాటించాలి: ఎస్ఐ



నవతెలంగాణ-గరిడేపల్లి

సంక్రాంతి పండుగ వేళ. విద్యార్థు లకు స్కూలు యాజమాన్యాలు సెలవులు ఇవ్వనున్నాయి. గ్రామాలలో కొందరు ఇంటిల్లిపాదీ సొంత ఊర్లకు వెళ్లాలని ఏర్పాట్లు చేసుకుంటారు. ఈ క్రమంలో ప్రజలు ఇళ్లల్లో ఉండరని, తెలుసుకొని ఇదే అదునుగా. చేసుకొని దొంగలు నగదు విలువైన వస్తువులకు పన్నాగాలు రచిస్తారని ముందస్తుగా గరిడేపల్లి పోలీసులు శుక్రవారం నాడు ఒక ప్రకటన ద్వారా హెచ్చరించారు, ఈ సందర్భంగా గరిడేపల్లి ఎస్సై నరేష్ మాట్లాడుతూ.. ఇంటి ముందు తలుపులకు ప్రధాన. ద్వారాలకు సెంటర్ లాక్ సిస్టం తో పాటు సెక్యూరిటీ అల్లారం మోషన్ " ఏర్పాటు చేసుకోవాలి మీ ఇంటిని గమనించాలని నమ్మకమైన ఇరుగుపొరుగు వారికి సూచనలు చేయాలి ఇంటిలో హాస్టల్లో విలువైన వస్తువులు అనగా డబ్బులు బంగారం వెండి ఆభరణాలను లాకర్‌లో భద్రపరుచుకోవాలి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న వారు ఆన్లైన్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలి. వాహనాలను ఇంటి లేదా హాస్టల్ పార్కింగ్ లోనే నిల్పవలెను, చక్రాలకు చైన్ సెంట్రల్ లాక్ సిస్టం అమర్చుకోవాలి ఇంటి ప్రధాన ద్వారానికి వేసిన తాళాలు కనపడకుండా కర్టెన్స్ వేయాలి. ఇంటిలోనే ఏదైనా గదిలో లైటు వేసి ఉంచండి. మీరు ఊరికి వెళ్లే విషయాన్ని అపరిచితులతో పంచుకోవద్దు, దిన పత్రికలు, పాల ప్యాకెట్లు ఇంటిముందు చేయవద్దని విక్రయదారులకు ముందుగా సూచించాలి. అనుమానితులు ఎవరైనా మీ గ్రామంలో తిరుగుతున్న ఏదైనా అత్యవసర సమయంలో గరిడేపల్లి పోలీస్ స్టేషన్ కు లేదా 100కు కాల్ చేయగలరు గ్రామాల్లో నుంచి ఊర్లోకి వెళ్లే వాళ్ళు పై సూచనలు పాటించి పోలీసులకు సహకరించగలరని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ కోరారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాన-చిట్యాల



చిట్యాల

తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండలంలోని పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులందర్నీ శుక్రవారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సావిత్రిబాయి చిత్రపటం జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బడుగు అరుణ ,మండల శాఖ అధ్యక్షులు ఏశమల్ల నాగయ్య, ఉపాధ్యక్షులు జానకి,రంగా రామలింగయ్య ప్రధాన కార్యదర్శి గడగోజు సతీష్, కోశాధికారి తోట చంద్రశేఖర్, కార్యదర్శులు డాక్టర్ ఉప్పల పద్మ, మందుగుల అండాలు, పూర్వ అధ్యక్షులు బొప్పని యాదయ్య, పొట్టబత్తుల శ్రీనివాస్, విజయలక్ష్మి, రాధ, రఘు, సాయిబాబా, చంద్రశేఖర్, దాసరి శ్రీరాములు, రామ్మోహన్, సకినాల రవి, హనీష్ ఫాతిమా, జానకి, జ్యోతి, కౌసల్య, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసి, దేశంలోనే తొలి బాలికల పాఠశాల ప్రారంభించి, బాల్య వివాహాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండలం లో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సీయల్ ఫ్రీడం పాఠశాల లో మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను తెలంగాణ స్టేట్ యూటీఎఫ్ జిల్లా శాఖ పిలుపు మేరకు సావిత్రీ భాయి జయంతి పురస్కరించుకొని సన్మానం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తరిరాము టీఎస్ యూ టీఎఫ్ మండల అధ్యక్షులు రమావత్ కృష్ణ, కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి గోలి కృష్ణ, యూ టీ ఎఫ్ మండల మహిళా అధ్యక్షరాలు బ్యూలా, కార్యదర్శి నరసింహ్మ ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన తిమ్మాపురం గ్రామస్తులు



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని బీఎస్.తిమ్మాపురం గ్రామస్తులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కలిశారు.ఈ సందర్భంగా భువనగిరి మాజీ సింగిల్విండో చైర్మెన్ ఎడ్ల సత్తిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పురాతన పెంకుటిల్లులు అన్ని కూలిపోయే దశలో ఉన్నా యన్నారు. ఇటీవల మంజూరైన ఇండ్ల నష్ట పరిహారం త్వరగా చెల్లిస్తే హుస్నాబాద్ వద్ద కేటాయించిన పునరావాస ప్లాట్లలో ఇండ్లు కట్టు కుంటామని తెలిపారు. మా గ్రామ నిర్వాసితులకు ఇండ్ల నష్టపరిహారం సాధ్యమైనంత తొందరగా చెల్లిం చాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ ఈ నెల 17 వ తేదీ తర్వాత తప్పకుండా ఇండ్ల నష్టపరిహారం నిర్వాసితుల ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకంతో తీవ్ర నష్టం

- ఆర్డీవో కార్యాలయం ముందు రైతులు నిరసన, వినతి అందజేత



నవతెలంగాణ-చింతలపాలెం

ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోదల పథకం వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని మండల రైతులు ఆర్డీవో కార్యాలయం ముందు రైతులు నిరసన, వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మళ్లీ అవే భూముల్లో ఈ కొత్త ఎత్తిపోతల పథకం తీసుకొస్తున్నారని, దీన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చింతలపాలెం బాధిత రైతులు వాపోతున్నారు. మండల పరిధిలోని కృష్ణానది నుండి ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకం లో భాగంగా చింతలపాలెం గ్రామ రెవెన్యూ శివారు లోని భూములు సంబంధించి సూర్యాపేట కలెక్టర్ ఇచ్చిన గెజిట్ 33/2024 లో భాగంగా చింతలపాలెం ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా తమ భూముల పైప్లైన్ పోయే రైతులు అందరూ మాకు ఈ ఎత్తిపోతల పథకం వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని దీనికి మా రైతులందరం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని 2013లో ఒక లిఫ్ట్ శివగంగా ఎత్తిపోతల పథకం లో భాగంగా ఎటువంటి నష్టపరిహారం తీసుకోకుండా మా భూములు నుండి పైప్ లైన్ వేయించామని, దానివల్ల 10 సంవత్సరాలుగా మా పంట నష్టపోతు వస్తున్నామని మళ్లీ కొత్త పథకం అంటూ అదే భూముల రావటం మాకు తీవ్ర అన్యాయమని, దీనికి వ్యతిరేకంగా పోరాడుతామని, ఇప్పుడు 40 మంది రైతులతో హుజూర్నగర్ ఆర్డీవో కార్యాలయంలో ఈ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ ఎత్తిపోతల పథకానికి వ్యతిరేకంగా వినతి పత్రాలు అందజేశామని బాధిత రైతులు తెలియజేశారు.

కాంగ్రెస్‌వి కక్ష పూరిత రాజకీయాలు : బీఆర్ఎస్



నవతెలంగాణ-వేములపల్లి

కాంగ్రెస్ కక్ష పూర్తి రాజకీయాలు చేస్తుందని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట మల్లేశ్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండ లంలోని శెట్టిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మా ట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టిని మరలచేందుకు కాంగ్రెస్ కుట్ర పూరిత రాజకీయాలు చేస్తుందన్నారు. ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే బీఆర్ఎస్ నాయకులు పై కేసులు పెడుతున్నారన్నారు. ప్రశ్నించే గొంతుకులను అణచివేయడం సరైనది కాదన్నారు. ప్రజలు గమనిస్తున్నారని పాలకులకు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఇలాగే వ్యవహరిస్తే రాష్ట్ర పురోగతి పై ప్రభావం చూపుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఇమేజ్ పెంచేందుకే ఫార్ములా తెచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరిత రాజకీయాలు మానుకొని రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గౌర్ శ్రీనివాస్, ఎంపిటిసి మజ్జిగపు సుధాకర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ గోపాలరావు, పెద్దపంగ సైదులు, నాగరాజు, శ్రీధర్, కుమార్, రాంబాబు, లింగారెడ్డి, రాము, వెంకటయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసరాల ధరలు తగ్గించాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నిత్యావసరాల వస్తువుల ధరలను తగ్గించాలని ,రేషన్ షాపుల మీద 14 సరుకులు ఇవ్వాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అమూల్య కాలనీలో డోర్ టు డోర్ సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి జిల్లా కమిటీ సభ్యురాలు కనుకుంట్ల ఉమారాణి, పూజ, ఝాన్సి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని బాబసాహెబ్ గూడెం కి చెందిన రిట్మెర్డ్ ఎస్ఐ వంటేపాక లక్ష్మయ్య ఆనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదేవిధంగా కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన ఆలకుంట్ల నారయణ అనారోగ్యంతో మరణించగా వారి మృతదే హానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

రిటైర్డ్ ఎస్ఐ లక్ష్మయ్య మృతికి నివాళి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని బాబాసాహెబ్‌గూడెంకి చెందిన రిటైర్డ్ ఎస్ఐ వంటేపాక లక్ష్మయ్య మరణించగా వారి పార్థివ దేహానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో చింతల శ్రీనివాస్ యాదవ్, వంటేపాక నాగయ్య, సీతమోహన్, యోహాను, అంబేద్కర్, లింగయ్య, సాయిలు, నల్గొండ మహేష్, వంటేపాక యాదగిరి, వంటేపాక సతీష్, సురేష్ పాల్గొన్నారు.

ఎంపీ చామలపై అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు రావుల శ్రీధర్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, వెంటనే వాటిని ఉప సంహ రించుకోవాలని మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రావుల శ్రీధర్‌రెడ్డి బీజేపీ నుంచి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు 8000 ఓట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. కేటీఆర్, కేసీఆర్ మెప్పు కోసం తలా తోక లేకుండా మాట్లాడుతున్నాడన్నారు. ఇప్పటికైనా నీ అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే నిరసనతో బుద్ధి చెప్పాల్సి ఉంటుందన్నారు.ఎంపీ చామల భువనగిరి రైల్వేస్టేషన్‌లో రైలు ఆపే సమస్యపై, విజయవాడ-వరంగల్ జాతీయ రహదారులపై ప్రొసెస్ నిర్మించుటకు కేంద్ర ప్రభుత్వంతో అనేక సంప్రదింపులు చేసి ప్రొసెస్ బ్రిడ్జిలను మంజూరు చేయించారని గుర్తు చేశారు. భువనగిరి ఎయిమ్స్ హాస్పిటల్ త్వరగా పూర్తి కావడం కోసం, నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్య క్రమంలో టీపీఈసీసీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, కాంగ్రెస్ మండలవర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎనగండ్ల సుధాకర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మునగాల

మండల పరధిలోని కలకోవ గ్రామంలో శు క్రవారం బీఆర్ఎస్ గ్రామ కమిటీని పార్టీ సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్ సమక్షంలో ఎన్ను కున్నారు. కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా బెల్లంకొండ వెంకన్న, మండవ వీరబాబు, ఉపాధ్యక్షులుగా దొంతగాని లింగయ్య, తొండల లింగయ్య, సహాయ కార్యదర్శులుగా ముదిగొండ సైద య్య, సోమయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు తొగరు రమేష్, ఎలకా వెంకటరెడ్డి, తాడువాయి సింగిల్ విండో అధ్యక్షులు తొగరు సీతారాములు, మునగాల పట్టణ అధ్యక్షులు వుడుం కృష్ణ, నర్రా ఇంద్ర శే ఖర్ రెడ్డి, ఎల్.పెద రామయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన తహసీల్దార్



నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ బక్క శ్రీనివాసులు నవ తెలంగాణ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు అనేవి వ్యక్తిగత ప్రయోజనాలకు,వ్యక్తిగత దూషణలకు తావు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమాజ శ్రేయస్సు కోసం పనిచేయాలన్నారు. క్షమజీవుల పక్షాన వారధిగా ఉంటూ,వాస్తవాలను వెలికితీయటంలో నవ తెలంగాణ దినపత్రిక ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ తారకరామన్,కార్యాలయ సిబ్బంది,సిబివిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,డైస్ క్లబ్ అధ్యక్షులు ఆకుల రఘుమయ్య నవతెలంగాణ రిపోర్టర్ ఏర్పుల శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

చిల్పకుంట్ల రోడ్డుకు మోక్షం



నవతెలంగాణ-నూతనకల్

గత ప్రభుత్వ పరిపాలనలో పునర్నిర్మాణానికి నోసుకొని మండల కేంద్రం నుండి శిల్పకుంట్ల వెంకేపల్లి నుండి సంగెం వరకు రోడ్డు పునర్నిర్మాణ పనులకు మోక్షం వచ్చిందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం పనులు ప్రారంభమై రోడ్డుకి ఇరువైపులా ఉన్న కంపచెట్లను జేసీబీ సాయంతో తొలగించారు. గత ఎన్నికల ముందు తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ రోడ్డు పునర్నిర్మాణం చేపట్టి బాధ్యత నాది అని హామీ ఇచ్చి సంవత్సరంలోనే నెరవేర్చారని ప్రజలు రోడ్డు పునర్నిర్మాణ పనుల ప్రారంభం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులు పునర్నిర్మాణం ఓమ్మార్గం నుండి వెంకెపల్లి వరకే అని చెప్పాస్తూ తప్పుడు ప్రచారానికి తెరపడింది. అధిక నిధులు మంజూరు చేయించి మండల కేంద్రం వరకు రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు సమాచారం. త్వరితగతిన రోడ్డును పూర్తిచేయాలని శాసనసభ సభ్యులను గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే పునాది

- డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే పునాది అని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశానని, సొసైటీలను బలోపేతం చేసి, రైతాంగానికి సేవ చేశామని డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం, యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు, వంగపల్లి గ్రామాలలో స్టోరేజ్, అగ్రి అవుట్ లెట్ భవనాలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్రాథమికవ్యవసాయ సహకార సంఘం మహాజనసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రాంతానికి ఎప్పుడు కూడా డీసీసీబీ చైర్మెన్ అవకాశం రాలేదన్నారు.ఎప్పుడూ కోదాడ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, హుజూర్‌నగర్ ప్రాంతాలవారే చైర్మెన్లు అయ్యేవారన్నారు.మాజీ సీఎం కేసీఆర్ వల్ల నాకు అవకాశం వచ్చిందన్నారు. మన ప్రాంతంలో ఉన్న సొసైటీలన్నీ బలోపేతం చేయాలని సంకల్పంతో పని చేశానని, రైతాంగానికి సేవ చేయాలని మన చైర్మన్లు ఎంత కోరితే అంత లోన్లు ఇచ్చారన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాలలో రూ.110 కోట్ల లాభాలలోకి తీసుకొచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మిట్ట వెంకయ్య, మండలాధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ సర్పంచ్ సమిలే రాజులక్ష్మి రామచందర్, మాజీ ఉప సర్పంచ్ కల్లేపల్లి మహేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ గడ్డమీది శ్రీనివాస్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కవిడే మహేందర్, బుడిగె నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలు ఇవ్వాలి

- వ్యకాస ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరికుప్పల వెంకన్న, సీడీఎస్ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం అర్హులైన పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలని ప్రకటించిన ఏడాదికి రూ.12వేలు ఆర్థిక సాయం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ముందు వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే విధివిధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు కలిగిన వారితోపాటు వలస కార్మికులను, కూలి పని చేసుకుని బతికే పేదలందరిని అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి పరిస్థితులలో జాబ్ కార్డు పేరుతో ఆత్మీయ పేరుతో రూ.12 వేల పథకాన్ని కుదించి లబ్ధిదారులను తగ్గించాలని చూస్తున్నారని అన్నారు. ఇలాంటి విధానాలు ప్రభుత్వం విరమించుకొని గ్రామ గ్రామాన భూమిలేని పేదలను గుర్తించాలని, ఐదు పది గుంటలు భూమి ఉన్న పేదలను కూడా ఈ పథకానికి అర్హులుగా తీసుకోవాలని, ప్రభుత్వము ఎకరం లోపు భూమి ఇచ్చి ఆ భూమిలో పంట పండించుకొనే అవకాశం లేకుంటే వారికికూడా 12 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రేషన్ కార్డు లేని వారికి వెంటనే రేషన్ కార్డు ఇవ్వాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఏమాత్రం సరిపోవు అన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డికి సమర్పించారు. ఈ సిపిఐ యం జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ ,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసాని కిషోర్, బోయిల్ల నవీన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమపంగు జానయ్య, ఆరె రామకృష్ణారెడ్డి, నల్ల మేకల అంజయ్య, జంపాల స్వరాజ్యం, నాయకులు కేతావత్ భద్రయ్య, వెలుగు మధు పాల్గొన్నారు.

వాస్తవాలను రాసే పత్రిక నవతెలంగాణ



నవతెలంగాణ-దేవరకొండ టౌన్

సమాచారంలో ప్రజలు ఎదుర్కొన్నటువంటి సమస్యల పైన ఉన్నది ఉన్నట్లు వాస్తవాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ పత్రిక అని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్డీఓ కార్యాలయం నందు నవ తెలంగాణ పత్రిక ఆఫ్ క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పట్టణాలలో ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పైన ఉన్నది ఉన్నట్టుగా ఎప్పటికప్పుడు రాసే పత్రిక నవ తెలంగాణ పత్రిక అని అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరించిన వారిలో ఆర్డీవో కార్యాలయం సిబ్బంది అయూబ్, మండల పాత్రికేయులు ఎర్ర కృష్ణ గౌడ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయతీ కార్యదర్శుల సమీక్షాసమావేశం



నవతెలంగాణ -నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి, చిట్యాల ,కట్టంగూర్ మండలాల గ్రామపంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశం శుక్రవారం మండలకేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య మాట్లాడుతూ వందశాతం ఇంటి పన్నులను వసూలు చేయాలన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలను హస్టల్స్ ,ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ వెంకటేశ్వర్లు , నార్కట్‌పల్లి ఎంపీఓ సుధాకర్ , చిట్యాల ఎంపీఓ సత్యనారాయణ , కట్టంగూర్ ఎంపీఓ పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థికి అభినందనలు



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందినటువంటి తొమ్మిదో తరగతి విద్యార్థి భూతరాజు సాయి వర్షిత్ మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జరిగిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా సేంద్రియ వ్యవసాయం అనే అంశం పైన రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచడంతో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్.నాగేశ్వరరావు నాయక్ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ చదువులో పోటీ పడుతూ పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. సాయి వర్షిత్ తమ పాఠశాలకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చారన్నారు.విద్యార్థిని అభినందించిన వారిలో పాఠశాల ఉపాధ్యాయులు ,తదితరులు ఉన్నారు.

అలుగుబెల్లి నర్సిరెడ్డిని ఎమ్మెల్సీగా మరోసారి గెలిపించాలి

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు కోరారు. శుక్ర వారం యాదగిరిగుట్ట మండల విద్యాధికారి కె.శరత్ యామిని ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.రెసిడెన్షియల్ పాఠశాలలో కేరళకర్తను నియమించాలన్నారు.సర్వీస్ రూల్స్ సవరించి బీఈడీ ఉన్న ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పీఎస్‌హెచ్‌ఎంగా పదోన్నతులు ఇవ్వాలన్నారు. పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, కొత్త పీఆర్సీ రిపోర్టును తెప్పించుకొని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి.బాలయ్య, వాయిస్ ఆఫ్ తెలంగాణ పత్రిక జిల్లా కన్వీనర్ ఎస్.కృష్ణారెడ్డి, మండల శాఖ అధ్యక్షులు బలి హరి శంకర్, ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకన్న, సీనియర్ నాయకులు కె.శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ఎం వీరారెడ్డి, దామోదర్‌రెడ్డి, మురళీకృష్ణ, జబీయుద్దీన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ,ఆదివాసి శిక్షణా తరగతుల ముగింపు సభను జయప్రదం చేయండి

- ట్రైకార్ చైర్మెన్ బెల్లయ్య నాయక్
- హాజరుకానున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క



ప్రజలు హాజరై విజయవంతం చేయాలన్నారు.

నేడు సాగర్‌కు రానున్న ఉపముఖ్యమంత్రి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

గత వారం రోజులుగా నాగార్జునసాగర్‌లో నిర్వహిస్తున్న గిరిజన ,ఆదివాసి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల శిక్షణ శిబిరాల ముగింపు సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ట్రైకార్ చైర్మెన్ బెల్లయ్య నాయక్ ,డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయకులు కోరారు. శుక్రవారం నాడు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్న హిల్ కాలనీలోని ప్రాజెక్టు హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గిరిజన ,ఆదివాసీ శిక్షణ శిబిరాల ముగింపు సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. వీరితోపాటు రాష్ట్ర మంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాసనసభ్యులు జైవీర్ రెడ్డి, బాలు నాయక్ లతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. వారం రోజుల పాటు నిర్వహించిన శిక్షణ తరగతులలో విద్యా విధానంపై ఆకునూరి మురళి, భూభారతి పై సునీల్, ప్రొఫెసర్లు కోదండరాం ,హరగోపాల్ ,కంచ ఐలయ్య లు, ఏఐసిసి సభ్యులు, సిద్ధమ్మిని సభ్యులు శిక్షణ తరగతులు హాజరైన వారికి ఎన్నో విషయాలపై అవగాహన కల్పించారన్నారు. శనివారం నిర్వహించే ముగింపు సభకు అధిక సంఖ్యలో

నాగార్జునసాగర్ కు శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క రానున్నారు. గత వారం రోజులుగా నాగార్జునసాగర్ లో జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఆదివాసి, గిరిజన శిక్షణ శిబిరాల ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేస్తున్నది. నాగార్జునసాగర్ విజయ్ గురుకుల పాఠశాల ప్రాంగణంలోని హెలిప్యాడ్ ను శుక్రవారం సాయంత్రం జిల్లా పోలీస్ ,రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హైదరాబాదులో శనివారం ఉదయం9.30 నిమిషాలకు బయలుదేరి10.15 నిమిషాలకు గురుకుల పాఠశాల ప్రాంగణంలోని హెలిపాడ్ లో దిగిన అనంతరం10.30 నిమిషముల నుండి మధ్యాహ్నం 12.30 నిమిషముల వరకు శిక్షణ శిబిరాల ముగింపు సభలో పాల్గొన్నారు. తదుపరి1.00 గంటలకు తిరిగి బయలుదేరి వెళ్లనున్నారు.

రూ.10వేల ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ- మిర్యాలగూడరూరల్

పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన దాసరి సతీష్ స్వప్నల ఇల్లు ఇటీవల విద్యుదాఘాతంతో పూర్తిగా కాలిపోయింది. యువజన కాంగ్రెస్ నాయకుడు ఆరికె ద్వారా విషయం తెలుసుకున్న స్థానిక పెద్ద వెంకటరమణ రైస్ మిల్ యాజమాన్యం మాశెట్టి శ్రీనివాస్ శుక్రవారం బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గూడపూరి శ్రీనివాస్, ఉబ్బపల్లి రాజశేఖర్, మంద శ్రీనివాస్, మిల్లు కార్మికులు రంజాన్, రాము తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణం లోని ఆదిత్య పాఠశాల లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి.సంక్రాంతి పండుగని పురస్కరించుకొని, ఆదిత్య పాఠశాల లో భోగి, సంక్రాంతి, కనుమ పండుగ లు కన్నుల విందుగా జరిగాయి. ఈ కార్యక్రమం లో, పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్ రెడ్డి,గోదాదేవి కి చిత్ర పటానికి పూల మాల అలంకరణ చేసి, పూజలు నిర్వహించారు. ఆదివిధంగా విద్యార్థుల కి భోగి పండుగ, సంక్రాంతి, కనుమ అంటే ఏమిటి? ఎలా జరుపుకుంటారు అని వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల లో భోగి మంటలు వేసి,విద్యార్థులు ఆట పాటల తో అలరించారు, ప్రీ ప్రైమరీ విద్యార్థులకి భోగి పండ్లు పోశారు. అలాగే సంక్రాంతి నాడు గాలి పటాలని ఎందుకు ఎగురవేస్తారో తెలియచెప్పి, గాలి పటాలు ఎగురవేశారు.ఈ కార్యక్రమం లో బసవన్న ల నృత్యాలు, హరిదాసు లు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించి, పోటీల్లో గెలుపొందిన విజేతలకి బహుమతులు అందజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని కోరారు.పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆదిత్య పాఠశాల లో మన మతాలకి అతీతం గాఅన్ని రకాల పండుగలని చేస్తూ, విద్యార్థుల్లో స్నేహభావాన్ని పెంపొందిస్తూ, అందరం సమానమే అనే భావాన్ని తెలియచేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ. బాలు, ట్రస్మా జెనరల్ సెక్రటరీ గాదె రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత,డెంటిస్ట్ %ర% కాసమోలోత్ డాక్టర్. జీ. స్వాతి, కైరలీ స్కూల్ ప్రిన్సిపాల్ బాజా వరలక్ష్మి, గ్రీన్ ఫుడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి చంద్రకళ, ఎస్ పి ఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ నీలిమ రెడ్డి పాల్గొన్నారు.

రమేశ్వరం టెంపుల్‌కు బస్సు ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదగిరిగుట్ట నుంచి నాగిరెడ్డిపల్లి గ్రామంలోని రమేశ్వరంలోని గోల్డెన్ టెంపుల్ వరకు బస్సు ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం రామేశ్వరం ఐదోభి బలరాం యాదగిరిగుట్ట డిపో మేనేజర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ సిద్ధగురు శ్రీ రమణానందమహర్షి ఆధ్వర్యంలో రమేశ్వరంలో నిర్మిచబడుతున్న ప్రముఖ ఆధ్యాత్మిక శివ మహాక్షేత్రానికి ప్రతిరోజు సుమారు 600 మంది భక్తులు వస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యాదగిరిగుట్ట డిపో నుంచి గోల్డెన్‌టెంపుల్ వరకు బస్సు ఏర్పాటు చేయాలని కోరారు.

సాగునీరు, రుణమాఫీతో రైతులకు పెద్దపీట



- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ఆలేరు నియోజకవర్గంలో దాదాపు 120 చెరువుల నింపి సాగునీరుతో, రుణమాఫీతో రైతులకు పెద్దపీట వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని, ప్రతి గ్రామానికి నీళ్లు అందించాలనే సంకల్పంతో సొంత నిధులతో ఓటీలు నిర్మాణం చేసి గొలుసుకట్టు చెరువుల ద్వారా నీళ్లను అందించామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం, యాదగిరిగుట్ట మండలం పలు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండల ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నమూనా ఇందిరమ్మఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం రాళ్లజనగాం, ధాతర్ పల్లి, మైలార్‌గూడెం గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపనచేశారు. అనంతరం కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బండి అశోక్ ఇంటికి రమ్మని ఆహ్వానించగా బీర్ల ఐలయ్య ఆతిథ్యం స్వీకరించారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో బండి అశోక్ గ్రామ, మండల అభివృద్ధి గురించి చర్చించారు. అనంతరం చిన్న కందుకూరు గ్రామంలో చెరువుకు ప్రత్యేకపూజలను నిర్వహించారు. పీఏసీఎస్ వ్యాపార సముదాయాన్ని ప్రారంభించి, సీసీరోడ్లు పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత వంగపల్లి గ్రామంలో పీఏసీఎస్ వ్యాపార సముదాయ భవనాన్ని ప్రారంభించారు.ఆ తర్వాత యాదగిరిగుట్ట పట్టణంలో మదర్సా ఉర్దూ పాఠశాలను ప్రారంభించారు. మండలంలోని మాసాయిపేట గ్రామంలో సీసీరోడ్లకు శంకుస్థాపన చేసి నూతనంగా నిర్మించబోయే పెద్దగట్టుకి ప్రత్యేక ప్రార్థనలు చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో పదేళ్లుగా జరగాలని అభివృద్ధిని ఈ ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిఅనుముల రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు.సీఎం రూ.10 కోట్ల నిధులివ్వగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. గతంలో ఒక్క చెరువు నింపని వారు ఇప్పుడు పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజుగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పీఏసీఎస్ డైరెక్టర్ ఏమాల ఏలేందర్‌రెడ్డి, మండల ఓబీసీ చైర్మెన్ శిఖ అరవింద్‌గౌడ్, మాజీ సర్పంచ్ సమిలే రాజులక్ష్మి రామచందర్, మాజీ ఉపసర్పంచ్ కాల్నే భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ కల్లేపల్లి మహేందర్, మదర్ డెయిరీ డైరెక్టర్ పుప్పాల నరసింహులు, మాజీ ఎంపీటీసీ కోక్కలకొండ అరుణ, మాజీ వార్డుసభ్యులు కర్లెం విజయ జహంగీర్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ గడ్డమీది శ్రీనివాస్, భానుచందర్, బత్తిని రాజు గౌడ్, చిన్నం శ్రీనివాస్, చేపూరి నరసింహ, కుండే సిద్దులు, పాండవుల సత్య ప్రకాష్, బండిరాములు, పసుల శ్రీనివాస్, కాదూరి గణేష్, బండి బాలు, గోపాలదాసిని, మారెడ్డి కొండల్ రెడ్డి, బండి ముత్యాల తదితరులు పాల్గొన్నారు.



కట్టంగూరు

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నవ తెలంగాణ -కట్టంగూరు

మండలంలోని పలు గ్రామాలకు చెందిన కళ్యాణ్ లక్ష్మి , షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం స్థానిక పీఆర్ఎస్ ఫంక్షన్ హాల్ లో చెక్కులను అందజేశారు.112 మంది లబ్ధిదారులకు ఆయన చెక్కులను అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది చుక్కయ్య, మాజీ జెడ్పిటీసీలు మాద యాదగిరి సుంకరబోయిన నర్సింహ్మా నాయకులు రెడ్డిపల్లి సాగర్ ,పల్లవు శ్రీనివాస్ రెడ్డి, పెద్ది యాదగిరి శంకర్ రెడ్డి, నంద్యాల వెంకటరెడ్డి, పుట్ట నరసింహారెడ్డి అయితగోని నారాయణ,గడుసు సుధీర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నార్కట్ పల్లి: మండల పరిధిలోని .50 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్ వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీఓ ఉమేష్, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ తరుణ్ , మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, జెడ్పీటీసీ మాజీ భరత్, స ట్టు సత్తయ్య, దూదిమెట్ల సత్తయ్య, ఎండి సర్వర్ అలీ, దూదిమెట్ల ప్రవలిక, వట్టిరం అచ్చాలు గౌడ్, షాకా.శ్రీనివాస్ రెడ్డి, ప్రజాపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండల కేంద్రంలోని పినికెల్ హై స్కూల్ లో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు నేరేడుచర్ల సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసాలపై1930టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని అన్నారు. వేధింపులపై100కుసమాచారం ఇవ్వాలని తెలిపారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైనా ఇబ్బ లింకులను క్లిక్ చేయొద్దని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకుసంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహనకల్పించారు.ఈ కార్యక్రమం నందు పినాకిల్ హై స్కూల్ ప్రిన్సిపల్ మదర్, పోలీస్ సిబ్బంది హెూమ్ గార్డ్ నాగరాజు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, నాగార్జున విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

పాఠశాలకు సామగ్రి అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

నిర్మాణ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వనం మహేష్, ప్రధాన కార్యదర్శి వంగర భరద్వాజ్, టీడీఈ విజయ్ రెడ్డి, మండలంలోని వంకేశ సభ్యులు, ఇతర ఎన్నారై సభ్యుల సహకారంతో మండలంలోని దామెర ప్రాథమికోన్నత పాఠశాలకు 50 వేల రూపాయల విలువైన పాఠశాల ఉపయోగకర సామగ్రి, బోధనాభ్యసన ఉపకర సామగ్రి, మైక్ సెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజశేఖరం, ఉపాధ్యాయులు యాదయ్య రమణ, ఇమామ్, జ్యోతి, శ్రీహరి, మహేష్, ఉజ్వల, శ్రవణ్, శిరీష, రవి, పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ చేసిన ఆర్డీఓ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండల సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2025 సంవత్సర డైరీని శుక్రవారం చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ గౌరవ అధ్యక్షులు డాకోజి లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు కానుగుల వెంకటయ్యలు ఆర్డీఓను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయో వృద్ధులను గౌరవించాలని, వారికి ఏదైనా అన్యాయం జరిగితే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డే కేర్ సెంటర్లను ఏర్పాటుచేయాలని, ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని వారు ఆర్డీఓను కోరారు.

జ్ఞాన సముపార్జనకు ఏకాగ్రత అత్యంత కీలకం

నవతెలంగాణ-చౌటుప్పల్

జ్ఞాన సముపార్జనకు ఏకాగ్రత అత్యంత కీలకమైందని చౌటుప్పల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్నె శివకుమార్ తెలిపారు. శుక్రవారం పాలకుర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మెన్ పాలకుర్ల మురళిగౌడ్ ఆధ్వర్యంలో స్వామివివేకానంద జయంతి వారోత్సవాలు నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు పారితోషికంతో పాటు వివేకానంద సాహిత్య పుస్తకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త బడుగు శ్రీరాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలని వినతి

నవతెలంగాణ-మోటకొండూరు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అనంతుల పాండురంగారెడ్డి,బీజేపీ మండల అధ్యక్షులు తండా కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో రాష్ట్ర నాయకులు పీసరి తిరుమల్‌రెడ్డి,మండల ఉపా ధ్యక్షులు మల్లఅశోక్,మండల ప్రధానకార్యదర్శి అలేటి నాగరాజు,మండల కోశాధికారి బాల్ద నర్సింహులు, మండల యువ మోర్చా అధ్యక్షులు భూమండ్ల సతీష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్,గడ్డం రమేశ్,బూత్ అధ్యక్షులు పూర్మ తిరుమల్, రేగు ఇస్తారి, భూమండ్ల మురళి, కొంతం యాదిరెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

అడ్డగూడూరు పీహెచ్‌సీ వైద్యాధికారిగా భరత్‌కుమార్

నవతెలంగాణ-అడ్డగూడూరు



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిగా డిప్యూటేషన్‌పై శుక్రవారం భరత్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన రాజపేట మండల వైద్యాధికారిగా పనిచేసి అడ్డగూడూరు మండల వైద్యాధికారిగా బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. కొన్నేండ్లు అడ్డగూడూరు వైద్యాధికారిగా పనిచేసిన డాక్టర్ ప్రవీణ్‌కుమార్ రాజపేట మండల వైద్యాధికారిగా డిప్యూటేషన్‌పై వెళ్లారు.ఈ సందర్భంగా డాక్టర్ భరత్‌కుమార్ మాట్లాడుతూ : మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరికి వైద్యం అందేలా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన భరత్ కుమార్ కు హాస్పటల్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-అడ్డగూడూర్

మండల కేంద్రంలో ఎస్బీఆర్ (ఫ్రెండ్స్) యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు.ఈ సందర్భంగా



ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ క్రీడలు ఆడడం వల్ల మానసికోల్లాసంతో పాటు శరీర దారుఢ్యాన్ని పెంపొందించు కోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో మోత్కూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కోపరేటివ్ బ్యాంక్ వైస్‌చైర్మెన్ చెడే చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటికాల చిరంజీవి, పూలపల్లి సోమిరెడ్డి, పాశం సత్యనారాయణ, గూడెపు పాండు,బొమ్మగాని లక్ష్మయ్య, నిమ్మనగోటి జోజి, మార్కెట్ డైరెక్టర్ బాలెంలసాగర్, బాలెంలసైదులు, మహిళా నాయకురాలు దాసరి వీరలక్ష్మి,ఎస్బీఆర్ యూత్ అధ్యక్షులు పూలపల్లి రాజశేఖర్‌రెడ్డి, యూత్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కిక్కిరిసిపోయిన వైష్ణవాలయాలు

- ఉత్తర ద్వార దర్శనానికి

తరలివచ్చిన భక్తులు

నవతెలంగాణ-రామన్నపేట



తొలి ఏకాదశి సందర్భంగా మండలంలోని వైష్ణవాలయాలలో ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు రావడంతో ఆలయాలని కిక్కిరిసి తతపోయాయి. మండల కేంద్రంలోని చెన్నకేశ్వర స్వామి ఆలయంలో, కక్కిరేణి గ్రామంలోని అటవీ ప్రాంతంలో అనంత స్వర్ణ గిరి లో ఉన్న పట్టాభి రామాలయంలో, సిరిపురం గ్రామంలోని రామాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా మహిళ భక్తులు అధికంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవ, ఉత్సవ విగ్రహాల ఊరేగింపు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లవణం ఉపేందర్, ఉండ్రా లింగారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, జెల్లా వెంకటేశం, కన్నె కంటి వెంకటేశ్వరాచారి, కొమ్ము శేఖర్, చిందం లింగయ్య, రామిని అంజయ్య, సోమ నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

పూర్ణగిరిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో గల స్వయంభు శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహస్వామి పూర్ణగిరి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామి ఉపాసకులు బత్తిని రాములు గౌడ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక విశిష్టత ఉందని, పూర్ణగిరిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం ప్రసాద పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పవన్ కుమార్‌శర్మ, కాంగ్రెస్ మాజీ మండలా ధ్యక్షులు ఎల్లంల జంగయ్య యాదవ్, మాజీ దేవాలయ చైర్మెన్ అతికం లక్ష్మీనారా యణగౌడ్, నాళ్ల చందు, మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్‌యాదవ్, మన్నేవారి పంపు మాజీ సర్పంచ్ బోయినిపాండు, వెంకటేశం పంతులు, శేఖర్, వెంకటేష్, ఉపేందర్, వడిచెర్ల కృష్ణ, వెంకటేష్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆడపిల్లల్ని అన్ని రంగాల్లోనూ సమానంగా చూడాలి

నవతెలంగాణ-మోత్కూర్

మున్సిపల్‌కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం స్మార్ట్‌లివింగ్ ప్రోగ్రాం బేటి సమాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బి.కవిత మాట్లాడుతూ ఆడపిల్లని అన్ని రంగాలలో సమాన దృష్టితో చూడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల రాష్ట్ర చైర్మెన్ శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'జీనియస్'లో సంక్రాంతి సంబురాలు

నవతెలంగాణ-భువనగిరి

తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలకు తెలిపే పండుగ సంక్రాంతి పండుగని వక్తలు పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక జీవీఎస్ హైస్కూల్‌లో సంక్రాంతి సంబురాలు భోగిమంటలతో, హరిదాసుల విచిత్ర వేషంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం సూర్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మహిళల అన్ని రంగాల్లో ముందు ఉండాలని మండల కార్యదర్శి కాసుల నరేష్, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భువనగిరి గణేష్ అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం ప్రైమరీ స్కూల్ గర్ల్స్ హైస్కూల్, బాయ్స్ హైస్కూల్ లో ఎస్ఎఫ్ఐ, మండల, డీవైఎఫ్ఐ పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ముగ్గులపోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ లక్ష్మి, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు భారతమ్మ,బాయ్స్ స్కూల్ హెచ్ఎం మంజుల, రిటైర్డ్ టీచర్ మంద సోమరాజు,పూల నాగయ్య, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సంఘం నాయకులు కంతి విక్రమ్,కామిని ప్రణయ్, కంతి రాజు, మోరి గాడి పృథ్వి,గాడిపల్లి ప్రశాంత్,రేగోటి ప్రశాంత్ పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సేవే భగవంతుని సేవగా భావించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తల్లిదండ్రుల సేవే భగవంతుని సేవగా భావించాలని, ఆదిలాబాద్ గోపాలకృష్ణ మఠం బాధ్యులు యోగానంద సరస్వతి అన్నారు. మండలంలోని కొలనుపాకలోని శ్రీ మాతా పితృగోక్షేత్రంలో జరుగుతున్న శత చండీ యాగంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. తొగుట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి యాగంలో అనుగ్రహ భాషణం చేశారు. ఆలేరు, కొలనుపాక గ్రామాల ప్రజలు యాగా నికి విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

నవతెలంగాణ-వలిగొండ

ఈనెల 11, 12వ తేదీలలో మండల కేంద్రంలో ఎఫ్ఎస్‌సీపీ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్టు ఆ సంఘం అధ్యక్షులు కొండూరు బాలరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ క్రీడా పోటీలు స్థానిక శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించబడునని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపల్‌కేంద్రానికి చెందిన పాలోజు బ్రహ్మాచారి, మహమ్మద్ అలీ, బోర్ర అలీనియా, మహమ్మద్ అలీనిసా, ఇటీవల ఆస్పత్రిలో పలు అనారోగ్య కారణాలవల్ల చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి అప్లై చేసుకోగా వారికి మంజూరైన రూ.1,30,000 చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి బాధితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ డైరెక్టర్ ఎండీ. సమీర్,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పురుగుల నర్సింహ, మైనార్టీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండీ. ఆయాజ్, పట్టణ నాయకుడు కారుపోతుల వెంకన్న గౌడ్,యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కొనతం నరేందర్‌రెడ్డి,గుండు శ్రీను,దేవరపల్లిరంగారెడ్డి, గడ్డం లక్ష్మయ్య,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెంట నగేష్,మోత్కూర్ సురేష్‌చారి, అలకుంట్లనర్సింహ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాలోజు శేఖర్ చారి,కన్నెబోయిన వెంకన్న,బొమ్మగాని ఉప్పలయ్య, గంధమల్లప్రవీణ్,వంగారిరాములు, పసునూరిరమేష్,బండ లింగయ్య, బీసు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన లింగాల సత్యం

నవతెలంగాణ-తుర్కపల్లి

తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు లింగాల సత్యం శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాగుల నరసింహ, ప్రధాన కార్యదర్శి దాసరి పెంటయ్య, డైరెక్టర్ గుర్రాల కనకయ్య ,బోయిని కనకయ్య, బోయిన పోచయ్య, రావుల నర్సింలు, రావుల శ్రీను, రాగుల హనుమంతు, సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ సాయి చైతన్య పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్‌కేంద్రంలోని శ్రీ సాయిచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా రంగురంగులతో సంక్రాంతిముగ్గులు వేశారు.హరిదాసు గంగిరెద్దుల పాటలతో అందర్ని అబ్బురపరిచారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బి.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ. ఈ కంప్యూటర్ యుగంలో పండగల ప్రాముఖ్యతను మరిచిపోతున్నారన్నారు.పండుగ అంటే కేవలం సంబరాలు కాదని, అది మన మనస్సులో చేసే పనిలో ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బి.కవిత, కే రవీందర్‌రెడ్డి, సైదులు, వసీమా, సాగరిక, సంపూర్ణపాషా, నవీన్, పేరెంట్స్ కమిటీ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామీ ఆలయంలో గురువారం వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం కల్పించారు.తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై యుగంధర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మత్స్యగిరి ఆలయంలో ఈ నెల 13 న గోదా రంగనాథ స్వామి కల్యాణం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఈ నెల 11న కూడారై ఉత్సవం,12 న 108 కళశాలతో అభిషేకం, 13 న 11 గంటలకు శ్రీ గోదాదేవి రంగనాథ స్వామిల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహనబాబు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్‌రెడ్డి, ధర్మకర్తలు, ఆలయ పండితులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గొంగిడి సునీతారెడ్డి భాష తీరు మార్చుకో

నవతెలంగాణ-రాజపేట



ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఎమ్మెల్యేను అవమానపరిచే విధంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతారెడ్డి భాష తీరు మార్చుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. మండలకేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆలేరు అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తీసుకురావడంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా చెరువులు నింపి ఆలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి కృషి చేస్తున్న ప్రభుత్వవిప్ బీర్లఐలయ్యకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక చేస్తున్న ప్రచారమే తప్ప వాస్తవాలు లేవన్నారు.ఒక బీసీ బిడ్డ పైన నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.

శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన పలువురు అయ్యప్ప స్వాములు శుక్రవారం శబరిమలైకు బయలు దేరారు.స్థానిక హనుమాన్ దేవాలయంలో గురుస్వామి గోపురాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి జాగిలాపురం శ్రీను,వడ్లకొండ మధు,అన్నారం శ్రీధర్,అన్నారం శేఖర్, చీరాల మహేష్ ,అన్నారం నాగరాజు,అన్నారం రిషి, జాగిలాపురం చింటూ, గురూ స్వామీ తోట వెంకటేష్, బండ శ్రీకాంత్, నల్గొండ భిక్షపతి, గంగిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,తదితరు స్వాములు పాల్గొన్నారు.

జాతీయ యువజన దినోత్సవం

నవతెలంగాణ-నాంపల్లి

స్వామి వివేకానంద ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ యువజన దినోత్సవాలనుమండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ముత్యం వెంకన్న మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని స్వామి వివేకానంద ఆలోచనలు, ప్రవచనాలు, ఆయన జీవిత శైలిలోని విలువలు యువతకు మార్గదర్శకంగా నిలిచాయన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు, దేశభక్తి గేయాల పోటీలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద ఉత్సవ సమితి సభ్యులు నాంపల్లి శివ, కళాశాల అధ్యాపకులు రజినీకాంత్, శ్రీనివాస్, సైదులు, ముత్యాలు, ప్రసన్నలత, శైలజ, సమతా, కళాశాల ఎన్.ఎస్. ఎస్ యూనిట్ అధికారి శిరీష, వాలంటీర్లు సందీప్, జయ శంకర్ నేత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వీసీని కలిసిన పార్ట్ టైం అధ్యాపకులు

నవతెలంగాణ-నాట్‌ట్‌పల్లి

మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలోని పార్ట్ టైం ఫ్యాకల్టీ అసోసియేషన్ శుక్రవారం వీసీ ప్రొ.ఖాజా ఆల్తాఫ్ హుస్సేన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. తమను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్‌గ్రేడేషన్ చేయాలని కోరారు.ఈ సందర్భంగా పార్ట్ టైం అసోసియేషన్ అధ్యక్షుడు డా.మద్దిరాల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకులు 6 నెలల జీతంతో అర్ధాకలితో బతుకుతున్నారని, వీలైనంత త్వరగా తమని అప్‌గ్రేడేషన్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డా.షరీఫ్,డా.ఆనంద్,డా. సైదులు,డా రామకృష్ణ,డా.శ్రీనివాస్,డా.సుధాకర్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని స్వాములవారి గ్రామానికి చెందిన ఊరపాక మల్లమ్మ, బుషిపాక కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామ మాజీ సర్పంచ్ అంగిరేకుల పాండు రెండు కుటుంబాల వారిని పరామర్శించి తన వంతు సహాయంగా రెండు కుటుంబాల వారికి రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గోపు యాదయ్య ,నల్లపు బాలరాజు, గడ్డి శ్రీశైలం, కీతహరి, ఎల్లయ్య, నిల్వల నరేష్, బలుసుల లక్ష్మయ్య, రజనీకాంత్, దుబ్బ యాదయ్య పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శీతాకాల ప్రత్యేక శిబిరం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో శుక్రవారం శీతాకాల ప్రత్యేక శిబిరం ముక్తాపూర్చింతబావి గ్రామాలలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ చైర్మెన్ హరిప్రసాద్ అధ్యక్షతన శీతాకాలం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాత్మ గాంధీ యూనివర్సిటీ, నల్గొండ ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మద్దిలేటి పసుపుల, విశిష్ట అతిథిగా ఎన్ఎస్ఎస్ స్టేట్ ఆఫీసర్ నర్సింహాగౌడ్ ఎన్ఎస్ఎస్ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మంజుల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ కొంగరి కృష్ణ, మాజీ సర్పంచులు దారెడ్డి మల్లారెడ్డి, బాలచందర్‌గౌడ్, ఇటమోనినరేందర్, సోషల్ ఆర్గనైజర్ కొండమడుగు రాజు, ఇడమోని అంజయ్య, స్థానిక స్కూల్ ప్రధానోపాధ్యాయులు పంతులు మధుబాబు, కుక్కలి మహేష్ కళాశాల అధ్యాపక బృందం, ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు దుర్గం సాయివర్ధన్, వి.జ్యోతి పాల్గొన్నారు.

హోల్‌సేల్ ధరలకే చీరల విక్రయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో మంతపురి రోడ్డు వస్త్రాణి ఉమెన్స్ వేర్ వస్త్రా దుకాణంలో, సంక్రాంతి పర్వదినం సందర్భంగా, పట్టణ, మండల పరిసర ప్రాంత మహిళల కొరకు హోల్‌సేల్ ధరలకే చీరలు విక్రయిస్తున్నట్లు వస్త్ర దుకాణ నిర్వాహకులు రచ్చ సాయి చందు శుక్రవారం తెలియజేశారు.డైలీ వైస్ సారీస్ వెయ్యి రూపాయలకు ఐదు చీరలు, వెయ్యి రూపాయలకు మూడు చీరలు విక్రయించనున్నట్లు చెప్పారు. ఇతర చీరలపై 40శాతం ప్రత్యేకత తగ్గింపుతో సంక్రాంతి ,భోగి కనుమ పండుగ సందర్భంగా అమ్మకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆలేరు మండల పట్టణ ,పరిసర గ్రామాల ప్రజలు మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైకుంఠ ఏకాదశి పూజలు

నవతెలంగాణ-చివ్వెంల

వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి, చందుపట్లలోని వెంకటేశ్వర స్వామి ఆలయములో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వార దర్శనము, లక్ష తులసీదళార్చన జరిపించారు. భక్తులు పూజలలో భక్తిశ్రద్ధలతో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన ఊరపాక మల్లమ్మ, బుషిపాక కృష్ణయ్య అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, ఏడుదొడ్ల ప్రభాకర్ రెడ్డి ఇరువురి కుటుంబాలకు వెళ్లి మృత దేహలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంత్యక్రియల కోసం ఇరు కుటుంబాలకు చెరో 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వీరితో పాటు మాజీ ఎంపీటీసీ బెక్కం రమేష్, గడ్డి పుల్లయ్య, మరగోని యాదయ్య కడారి శ్రీను, దుబ్బ ముత్తయ్య, కొమ్ము రామస్వామి, దుబ్బ పెద్ద యాదయ్య ఉన్నారు.

శ్రీ నవభారత్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని శ్రీ నవభారత్ డిగ్రీ & పీజీ కళాశాల శుక్రవారం సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. విద్యార్థినులు అందరూ కూడా చాలా అద్భుతంగా రంగవల్లులను అలంకరించారు.సంస్కృతీ సంప్రదాయాలను అనుసరిస్తు అద్భుతమైనటువంటి రంగురంగుల ముగ్గులను ఈ రంగవల్లి కార్యక్రమంలో వేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రత్యేకమైన ఆకర్షణగా భోగిమంటలు, సాంప్రదాయ నృత్య రీతులను అనుకరిస్తూ తమ ఆటపాటలతో పతంగులు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ చిక్కా ప్రభాకర్‌గౌడ్, డైరెక్టర్లు ముద్దాడి శ్రావణి , పద్మ ,ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్‌గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ ఎల్లేష్, రమేష్ , శ్రీధర్ ,వెంకన్న, స్వామి, శ్రీకాంత్, శ్రవణ్,సునీల్, భరధ్వజ్, క్రాంతి, వెంకటేశ్, పూలచంద్, బాలకృష్ణ, ప్రశాంత్ ,నరేందర్, స్పందన ధరణి, భావిక, అంబికా, మౌనిక ,ప్రసన్న, సాత్విక, పరిపూర్ణ తనూజ, కల్పన పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐయిలయ్య పై ఓర్వలేకనే ఆరోపణలు

మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఐలయ్య రాజకీయంగా ఎదుగుదల చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి విమర్శించారు. ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఎంఎ ఎజాజ్, కె వెంకటేశ్వరరాజుతో కలిసి విలేకర్లతో మాట్లాడారు.నియోజకవర్గ అభివృద్ధిని గొంగిడి సునీత పట్టించుకోలేదన్నారు. నియోజకవర్గంలో తన ఉనికి కనుమరుగు అవుతుందని ఆరోపణలు చేస్తూ, అసత్య ప్రచారం చేస్తున్నారని చెప్పారు. 9 ఏండ్లు ఎమ్మెల్యేగా పనిచేసి, పదవి ఉడిపోవడంతో మతిభ్రమించి మాట్లాడుతుందని చెప్పారు. అధికారంలో ఎంత సంపాదించారని, అవినీతిపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి పాదాల వద్ద బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ గొంగిడి సునీత చౌకబారు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తప్పు చేస్తే కార్యకర్తలే నిలదీస్తారని, సునీత ఆరోపణలు చేస్తున్నట్లు, సంబంధిత డాక్యుమెంట్లలో బీర్ల ఐలయ్యకు సంబంధించిన వ్యక్తులు గాని,కాంగ్రెస్‌కి చెందినవారు గానీ, బీర్ల ఫౌండేషన్ చెందిన సభ్యులు గాని లేదని వివరించారు. కొలనుపాక ల్యాండ్ ఇష్యూతో బీర్లకు సంబంధం లేదని,బీర్ల అయిలయ్య బినామీలు ఎవరో నిరూపించాలని, అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 150 డాక్యుమెంట్లలో తన అనుచరుల పేర్లు ఒక్కటి ఉన్నా రాజీనామా చేస్తారని, నిరూపించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటవా అని నిలదీశారు. మతి లేని మాటలు మాట్లాడవద్దని, జంగయ్య యాదవ్ మాటల్లో అర్థం లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నార్మల్ మదర్‌డెయిరీ డైరెక్టర్ బత్తుల నరేందర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్ గుత్తా శమంత రెడ్డి, ఏసీఎస్ డైరెక్టర్ కే సాగర్‌రెడ్డి, నాయకులు ముదిగొండ శ్రీకాంత్, ఎండి జైనువద్దీన్, బీజాని భాస్కర్, కుళ్ళ నరసింహులు, బండ జహంగీర్, పాము అనిత , మన్నే సంతోష్ , జట్ట సిద్దులు, భాస్కర్, నాగరాజు పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రసాదించిన మహనీయుడు మన్మోహన్

నవతెలంగాణ-నకిరేకల్

తనదైన ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని పేదరికం నుండి రక్షించిన గొప్ప పాలనా దక్షుడు మన్మోహన్ సింగ్ అని ప్రొఫెసర్ కె.అంజిరెడ్డి పేర్కొన్నారు శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సామాజిక శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టేనాటికి దేశ ఆర్థిక వ్యవస్థ చాలా దీనావస్థలో ఉందని, ప్రధాని పి.వి. నరసింహారావును ఒప్పించి దేశం ఆర్థికంగా చక్కబడేందుకు ఎల్ పి జి ఒప్పందాలను అమలు పరచారని, యుపిఏ కూటమి ప్రభుత్వానికి నాయకుడుగా ఉపాధిహామీ పథకం, విద్యాహక్కుచట్టం, సమాచార హక్కుచట్టం వంటి కీలక చట్టాలను తెచ్చిన ప్రధానిగా దేశప్రజల మనస్సుల్లో మన్మోహన్ సింగ్ నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య, అధ్యాపకులు నాగు, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస చారి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, శంకర్, శివ శంకర్, నరసింహ చారి, ఉపేందర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-పాలకీడు

మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో ఎంపీ లాడ్స్, డీఎంఎఫ్‌టి, ఎన్ఆర్జిఎస్ నిధుల నుండి సుమారు రూ.6 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్, జిల్లా నాయకులు మోతిలాల్ నాయక్‌లు శంకుస్థాపన చేశారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి తమ నాయకుడు ఉత్తం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని గోపాల్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్ రావ్, పంచాయతీ కార్యదర్శి బాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు అత్తి రాంబాబు, మండల నాయ కులు అందేరాజు, కోపరేటివ్ డైరెక్టర్ కీత శ్రీనివాస్, గ్రామ నాయకులు వీరబాబు , రామ నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ అందే శేషగిరి, సూరోజు మదానాచారి,అందే కనకయ్య, నరేష్, కోదండరామయ్య పాల్గొన్నారు.

అద్దె బస్సుల బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో నడుస్తున్న ఆర్టీసీ బస్సులలో మహాలక్ష్మి పథకం కింద అద్దె బస్సుల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర అద్దె బస్సు యజమానుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అబ్బ మధుకర్‌రెడ్డి అన్నారు.చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో రిక్కల సత్తిరెడ్డి గార్డెన్ శుక్రవారం ఆ సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహాలక్ష్మి ఉచిత ఫ్రీ బస్సు పథకం అద్దె బస్సుల యజమానులకు పెనుభారంగా మారిందన్నారు. ముఖ్యంగా 2014-2015 అద్దె బస్సుకు సంబంధించిన రిప్లేస్మెంట్ వ్యవహారం గురించి ఆర్టీసీ అధికారులను తీర్మానం చేయాలని కోరారు.ప్రభుత్వ నిర్ణయాన్ని వమ్ము చేయకుండా మహాలక్ష్మి పథకాన్ని సజావుగా నడుపుతున్నామని తెలిపారు. అద్దె బస్సుల సమయం ఇంకొక మూడు నెలలవుతున్న సందర్భంలో తక్షణమే పాత విధానాన్ని కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి సత్యంబాబు, గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్ ,యాదయ్య, కమిటీ సభ్యులు, యజమానులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన భూపతి బాలమల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.మృతుని కుటుంబానికి ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు రాపోలు లక్ష్మారెడ్డి శుక్రవారం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, పాలసంఘం చైర్మెన్ జూకంటివీరయ్య, మాజీ సర్పంచ్ సీతాల వీరయ్య, గౌర బక్కయ్య కాలే నరసింహులు, బాల మల్లేశం, నర్సింహులు, దామోదర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఉద్యమించాలని, జిల్లా కేంద్రంలోని హెచ్‌పిసిఎల్ ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్ల యొక్క వేతనాలను తక్షణమే పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం హెచ్‌పిసిఎల్ ఆయిల్ ట్యాంకర్ల డ్రైవర్ల ఏఐటీయూసీ అనుబంధంతో ఐదవ రోజు సమ్మెలో భాగంగా సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికులకు వారి కడుపు మంట ట్రాన్స్పోర్ట్ యజమానికి అర్థం కావడం లేదని వారి ఓపిక నశిస్తే జరిగే పరిణామాలకు ఎవరు బాధ్యత వహించారని ఆయన ఘాటుగా హెచ్పీసీఎల్ ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాల ఉద్దేశించి విమర్శించారు. రాత్రి ఇంకా పగలనక ఊడిగం చేస్తున్న డ్రైవర్ల వేతనాలు పెంచడంలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి వాయిస్తుందని కనీసం శాంతియుతంగాసమ్మె చేసే హక్కు లేదని నిరసన తెలపడానికి వీలులేదని దౌర్జన్యానికి పాల్పడుతున్న యాజమాన్యం చర్యలు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని ఆయన అన్నారు. జీతభత్యాలను పెంచి ఇతర సమస్యలను పరిష్కరించుకుంటే మిలిటెంట్ పోరాటానికి సిద్ధమవుతావని హాని హెచ్చరించినారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, హెచ్పీసీఎల్ ట్యాంక్ డ్రైవర్ల అధ్యక్షులు ఎస్కే బాబా కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, ఆల్ టాంకర్స్ డ్రైవర్స్ అందరు పాల్గొన్నారు.

కస్తూరీబాలో సావిత్రిబాయి పూలే జయంతి

నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, కస్తూరీబా గాంధీ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి మండల విద్యాధికారి తరి రాము,ప్రిన్సిపాల్ జ్యోస్న,యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ కృష్ణ, గోలి కృష్ణ, సభ్యులు నర్సింహ,మహిళా ఉపాధ్యక్షురాలు బ్యూలా పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షులు రమావత్ కృష్ణ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించి సావిత్రిబాయిపూలే ఫొటోతో కూడిన జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, అంధకార భారతావనిలో మెరిసిన వేగుచుక్క సావిత్రిబాయిపూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామనందతీర్థ గ్రామీణ సంస్థలో ఉచిత శిక్షణ కోర్సులు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండల పరిధిలోని జలాల్పూర్ గ్రామ స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలు దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం కింద గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు పలు స్వయంఉపాధి కోర్సులలో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ఆ సంస్థ చైర్మెన్ కిషోర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. బేసిక్ బ్యూటిషన్ రెండు నెలలు, అడ్వాన్స్ బ్యూటీషియన్ మూడు నెలల కోర్సులకు 10వ తరగతి పాసైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు మంచి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.8 నుంచి 35 ఏండ్ల మధ్య వయస్సు కలిగి ఉండి అర్హత కలిగిన వారు స్టడీ సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ ఫొటోలతో జనవరి 20న సంస్థలో హాజరు కావాలన్నారు. మిగతా వివరాలకు ఫోన్ నెంబర్ 913390811 సంప్రదించాలన్నారు.

సంస్కృతీ, సాంప్రదాయాల కలయికే సంక్రాంతి


పెద్దవూర

నవతెలంగాణ-పెద్దవూర

సంస్కృతీ, సంప్రదాయాల కలయికే సంక్రాంతిపండుగ అని వెల్మగూడెం జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెదెళ్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వెల్మగూడెం లోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు భోగిమంటలు, రంగ వల్లులు వేసి వేడుకలు జరుపుకున్నారు. ముందస్తు సంక్రాంతి రసంబరాలు పిల్లను ఆకట్టు కున్నాయి. విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలించి ఉత్తమ ముగ్గులు వేసిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం చేశారు.కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చీదెళ్ల శ్రీనివాస్,పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు, వసంత కుమార్, హిమవంత రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, రామాంజి రెడ్డి, సమత, శకుంతల,వెంకటయ్య,వ్యాయామ ఉపాధ్యాయుడు నిమ్మల లెనిన్ బాబు, అయోషా, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ లక్ష్మి సురేందర్, పాల్గొన్నారు.

గ్రేట్ వే పాఠశాలలో..

తిరుమలగిరి సాగర్ : మండల కేంద్రంలోని గ్రేట్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ బ్రహ్మచారి ఆధ్వర్యంలో పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో హరిదాసు, గంగిరెద్దు, వివిధ సాంప్రదాయ పద్ధతులలో వేషధారణలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రైతులు భోగ భాగ్యాలతో సకల సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇటీవల పాఠశాలలో నిర్వహించిన ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలలో ఉత్తమ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ , ప్రశంసా పత్రాలను అందజేశారు. భోగి మంటలు వేసి ఆనందోత్సాహాల మధ్య నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, వంగూరి శ్రీనివాస్, బషీర్, శ్యాంసుందర్, వై. శ్రీనివాసులు, లింగస్వామి, శోభారాణి, సిహెచ్ మంజుల, మోక్షారాణి, సరిత, లక్ష్మి, హమీద, కల్పన, భాను సుల్తానా, రాజలక్ష్మి, పి ఈ టీ లు ప్రవీణ్ కుమార్, హాస్టల్ వార్డెన్ లు సిహెచ్ సింహాద్రి, లచ్చు నాయక్ గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డాన్ బోస్కోజూనియర్ కళాశాలలో ..

చండూరు : స్థానిక డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ తెలుగు ప్రజలందరికి సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు.కళాశాలలో విద్యార్థినులకు రంగవల్లి పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, యాజమాన్యం పాల్గొన్నారు.

సన్ షైన్ పాఠశాలలో..

సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక సన్ షైన్ పాఠశాలలో విద్యార్థినిలు పాఠశాల ఆవరణలో రంగురంగుల


చండూరు

ముగ్గులతో రంగవల్లులను చూడముచ్చటగా కన్నుల పండుగగా తీర్చిదిద్దారు. శుక్రవారం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా వెంకన్న మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది రైతులకు పెద్ద పండుగ ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఇంటికి వచ్చే సమయం అని రైతులకు సంతోషాన్నిస్తుంది అన్నారు. హరిదాసులు, గంగిరెద్దులు, గొబ్బెమ్మలు మొదలగు వాటితో సంక్రాంతి పండుగ కళకళలాడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రవికాంత్, వినయ్, నాగమణి, లతీఫ్ పాషా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గాంధీజీ లో...

చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలను ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు పాఠశాల మైదానంలో సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చి రంగు రంగులతో, ఆటపాటలతో, విద్యార్థుల హరిదాసు వేషధారణతో సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు. ఈ గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మొదటి రోజు రంగురంగులతో ఇంటి ముందు వాకిట్లో సంక్రాంతి ముగ్గులు వేసి, భోగిమంటలు వెలిగించి ఆ మంటల్లో పిడికలు వేసి, ఆ పిడికల భస్మాని నుదుట పెట్టుకుంటే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని, చేదు జ్ఞాపకాలను, పాత వస్త్రాలను భోగిమంటల్లో వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

చింతపల్లి : మండలంలోని కురుమేడ్ ఎక్స్ రోడ్ లో ఉన్న నవోదయ మోడల్ స్కూల్, సెంట్ మేరీ స్కూల్లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు, గాలిపటాల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్లు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు మానసిక ఉల్లాసం కోసం ముగ్గుల పోటీలు గాలిపటాల పోటీలు, వ్యాసరచన పోటీలు ఎంతో విద్యార్థులకు దోహదపడతాయన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు గాలిపటాల పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నవోదయ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ అనంతుల జంగయ్య గౌడ్, సెంట్ మేరీ స్కూల్ కరస్పాండెంట్ జాంగిర్, వంశీకృష్ణ, సంధ్యారాణి, నజియా బేగం, మాలతి,కావ్య, జ్యూమి, మమత, ఆమిన్, శివమణి శివాని, శివాని తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

నాంపల్లి : నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి


నాంపల్లి

సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో సంక్రాంతి పండుగకు స్వాగతం పలకాలని పిండి వంటలు, నూతన వస్త్రాలతో పండుగ జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు పాఠశాల మైదానంలో సంక్రాంతి ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పేర్చి రంగు రంగులతో, ఆటపాటలతో, విద్యార్థుల హరిదాసు వేషధారణతో సంక్రాంతి పండుగకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, చిల్కూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జెఎంజె హైస్కూల్ లో ..

శాలిగౌరారం : శాలిగౌరారం మార్కెట్ లోని జెఎంజె ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో శుక్రవారం విద్యార్థులకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.విద్యార్థులు అన్ని రంగుల తో అందంగా ముగ్గులు వేశారు. అనంతరం ముగ్గుల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల ఇంచార్జ్ పంతంగి జానయ్య ప్రిన్సిపాల్ వెంగళి జానయ్య లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు గాజుల రమేష్, కొయ్యడ శివశంకర్,యాదయ్య, ఖాజా మోహినుద్దీన్,సువర్ణ డెంకల వెంకటమ్మ,సత్యవతి, నాగలక్ష్మి,ఉమారాణి, మౌనిక పావని, మమతలు పాల్గొన్నారు.

వల్లాల ఆదర్శ పాఠశాలలో

మండల పరిధిలోని వల్లాల ఆదర్శ పాఠశాలలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం నుంచి సెలవులు ఉండడంతో ఆదర్శ పాఠశాలలో ముగ్గుల పోటీలు, పతంగులు, పోటీలు నిర్వహించారు,ఈ పోటీలల్లో గెలుపొందిన విద్యార్థులకు కుక్కడపు శ్రీనివాస్, బహుమతులను స్పాన్సర్ చేసి, అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, మరియు ఉపాధ్యాయులు చిత్తలూరి సత్యనారాయణ, సంధ్యారాణి,కేతేపల్లి శ్రీను, దామెర్ల కృష్ణయ్య, సంపత్ కుమార్, అనురాధ, సంగీత, సంధ్య ,సృజన, శ్వేత, స్వప్న, శ్రీరాములు, ఆంజనేయులు, రవి, యూనుస్, మల్లేష్, వేణు, సహన, సరస్వతి, రాధ, సువర్ణ, పావని తదితరులు పాల్గొన్నారు

మదర్స్ ల్యాబ్ పాఠశాలలో ..

మిర్యాలగూడ : పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో



ఉన్న మదర్స్ ల్యాబ్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. చిన్నారులు రంగులతో కూడిన ముగ్గులు వేయడంతోపాటు భోగి మంటలు వేసి హరిదాసు కీర్తనలు విచిత్ర వేషధారణలతో సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ పొదిలి శ్రీజ మాట్లాడుతూ తెలుగు వారి ముఖ్య పండుగలలో సంక్రాంతి పర్వదినం ప్రత్యేకమైనదని మన సంస్కృతీ, సాంప్రదాయాలను తెలియజేసే గొప్ప పండుగని అన్నారు. అనంతరం ముగ్గులు ప్రథమ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రేమలత, ఉమా, ప్రశాంతి, రాణి, శిరీష, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు



నవతెలంగాణ-నకిరేకల్

వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలను శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని పలు దేవాలయాలలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చందుపట్ల గ్రామంలో

నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజామున 4 గంటలకు మంగళ హారతులతో వచ్చి పుష్పమాల కైంకర్యంలో పాల్గొన్నారు. ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకుని గోదాదేవి పాశురాలను చదివారు. 13న శ్రీ గోదా రంగనాథస్వామిల కళ్యాణం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ మేడవరపు కిషన్ రావు కోరారు. కార్యక్రమంలో గోదా భక్తమండలి సభ్యులు , మాజీ ఎంపిటిసి ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న, వనం చందర్ రావు, పుట్ట నాగయ్య, కొప్పు సత్తయ్య, మలిగిరెడ్డి రంగారెడ్డి, పొనుగోటి జలంధర్ రావు, ఐటిపాముల రాజు పాల్గొన్నారు.

చండూరు :ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ భూదేవి నీలాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారు ఉత్తర ద్వారం గుండా దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. విశ్వహిందూ పరిషత్ చండూరు ప్రఖండ వారి ఆధ్వర్యంలో ఇంటింటికి శ్రీమద్ భగవద్గీత కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద తేలుకుంట్ల శత్రయ్య, దాచేపల్లి సంపత్, కోమటి వీరేశం, సంగు జానయ్య, కొంపల్లి అచ్చయ్య గౌడ్, రుద్ర నాగరాజు దాతల ఆర్థిక సహకారంతో ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోశ్రీ కందాల శ్రీనివాసాచార్యులు, జిల్లా ప్రఖండ కార్యదర్శి కోటగిరి సంతోష్, ఆలయ చైర్మన్ కోమటి వీరేశం, మాజీ సర్పంచ్ కోడిగిరి బాబు, తాడిశెట్టి గంగాధర్, ఆలయ పూజారులు గుర్రం సత్యనారాయణ, చెరిపెల్లి వెంకటేశం, తిరందాసు ఆంజనేయులు, గంజి గంగాధర్, రాపోలు వెంకటేశం గంజి బిక్షం, గంజి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఏకైక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి



ఆలయంగా వాసికెక్కిన మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో శుక్రవారం వైభవపేతంగా జరిగాయి. పూజల అనంతరం ఆలయంలో చేపట్టిన ఏకాదశి మహా యజ్ఞాన్ని ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ, అశ్విన్ శర్మ జరిపించారు. ముక్కోటి పర్వదినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడంతోపాటు మహా యజ్ఞంలో పాల్గొన్నారు.కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ రెడ్డి పల్లి మనోహర్, బండారు అరుణ్ గుప్తా, బండారు యాదయ్య నాగమ్మ, చేగోని సైదులు లక్ష్మీ కొంపల్లి లక్ష్మయ్య మంగమ్మ దంపతులతోపాటు రెడ్డిపల్లి సైదులు, కాపుగంటి గోపి, ఓరుగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ రూరల్:ముక్కోటి ఏకాదశి సందర్భంగా పట్టణంలోని ఈదులగూడలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తులు తరలివచ్చి గోదారంగనాదస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో 16, 5, 4 వార్డుల కౌన్సిలర్లు బండి యాదగిరిరెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్లా నాగమ్మ వెంకన్న, భక్తులు పాల్గొన్నారు.